జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ఈనెల 14 తేదీ
అంబేడ్కర్ జయంతి సందర్భంగా
పూలే, అంబేడ్కరిస్టులు
ప్రజాపాలన దినపత్రిక కు
ప్రకటనలు ఇచ్చి సహకరించవలసిందిగా కోరుతున్నాం.
సైజ్
మొదటి పేజీ - Rs.5000/- 8x12
బ్యాక్ పేజీ - Rs.3000/- 8x10
లోపల పేజీ - Rs.2000/- 8x10
వివరాలకు ఈ క్రింది
8886022523, 9000621111, 9948725373 నెంబర్లలో
సంప్రదించగలరు.

సంపుటి 7 సంచిక 26 | హైదరాబాద్, ఏప్రిల్ 13 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## బిఆర్ఎస్ ఆత్మీయ సమేళనంలో...

# విషాదం



### బాణాసంచా కాల్చిన కార్యకర్తలు
### గుడిసెకు నిప్పంటుకొని పేలిన సిలిండర్
### ఇద్దరు మృతి, 8 మందికి గాయాలు
### తెగిపడిన కాళ్లు.. బయటికి వచ్చిన పేగులు
### హాహా కారాలు.. భయానక దృశ్యాలు
### ఖమ్మం జిల్లా చీమలపాడులో ఘటన

ఖమ్మం: ఖమ్మం జిల్లా కారేపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఘోరం జరిగింది. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసిన కొద్దీ దూరంలో గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. దాదాపు 10 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే దగ్గరలోని ఆస్పత్రులకు తరలించారు. గాయపడ్డ వారికి ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు. కారేపల్లి మండలం చీమలపాడులో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా కలకలం రేగింది. పెద్ద ఎత్తున అర్తనాదాలు వినిపించాయి. ప్రమాదం జరిగిన ప్రాంతం పూర్తిగా రక్తసిక్తమైంది. ఏం జరిగిందో తెలుసుకునే లోపే ఘోరం జరిగిపోయింది. అప్పటి వరకూ ఎంతో సంతోషంగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రాణభయంతో పరుగులు తీయడం కనిపించింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఈ దుర్ఘటన జరగంతో అందరూ షాక్ లో ఉన్నారు.

**ప్రమాదం వెనుక..?**
బీఆర్ఎస్ కార్యకర్తల అత్యుత్సాహంతోనే గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిందని చెబుతున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన కొందరు కార్యకర్తలు సంతోషంలో పటాకులు పేల్చారని, దీంతో నిప్పు రవ్వలు ఎగిరి.. పక్కన ఉన్న ఓ గుడిసెలో ఉన్న సిలిండర్ పై పడడంతో అది పేలిందని అంటున్నారు. ఈ ప్రమదంలో స్పాట్ లో ఒకరు చనిపోయారు. ఆస్పత్రికి తరలిస్తుండగా.. మరో వ్యక్తి చనిపోయారని తెలుస్తోంది. గాయపడ్డ వారిలో పోలీసులు, ఇద్దరు జర్నలిస్టులు ఉన్నారని సమాచారం అందుతోంది.

**నిర్లక్ష్యం ఖరీదు**
స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్, ఎంపీ నామా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో(మిగతా 2లో..)

## సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి



ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన ఘోర ప్రమాదం పట్ల బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఊహించని రీతిలో సిలిండర్ పేలి.. ఇద్దరు కార్యకర్తలు మరణించడం, పలువురికి తీవ్ర గాయాలు పాలయ్యారని తెలిసిన వెంటనే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఫోన్ చేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న ఎంపీ నామా నాగేశ్వర్ రావుకు కూడా ఫోన్ చేసి, ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆదేశించారు. మరోవైపు.. మంత్రి కేటీఆర్ కూడా ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులను ఆదుకుంటామని స్పష్టం చేశారు.

## మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా

బాధిత కుటుంబాలకు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 10లక్షలు ఆర్థికసాయం అందించనున్నట్లు తెలిపారు. క్షతగాత్రులకు రూ. 2లక్షల ఆర్థిక సాయంతో పాటు వైద్యానికి అయ్యే ఖర్చును పూర్తిగా భరించనున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్ లో మరో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్ : హైదరాబాద్ లోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మల్లాపూర్ పారిశ్రామికవాడలో జేవీ ఇండస్ట్రీస్ కంపెనీలో ఈ ఘటన జరిగింది. మంటలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. భారీగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో అక్కడున్న స్థానికులు భయంతో పరుగులు తీశారు . స్థానికుల సమచారంతో ఘటనా స్థలానికి వచ్చిన మూడు ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పుతున్నాయి. ఉవ్వెత్తున ఎగసిపడుతున్నమంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు సిబ్బంది. దట్టమైన పొగ కమ్మేయడంతో మంటలను ఆర్పేందుకు సిబ్బందికి ఇబ్బందిగా మారింది. అయితే ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం ఎలా జరిగిందనేదానిపై ఆరాదీస్తున్నారు. చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకుంటున్నారు.

## డి 9 గ్యాంగ్ ను వదిలే ప్రసక్తే లేదు: రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ముఖ్యమంత్రి కేసిఆర్, ఆయన కుమారుడు, మంత్రి కేటీఆర్ తో పాటు సోమేశ్ కుమార్, జయేశ్ రంజన్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్లు, మరో ఇద్దరు ఐఏఎస్‌లు, టోటల్‌గా డీ9 గ్యాంగ్ కలిసి తెలంగాణలో విధ్వంసం సృష్టిస్తున్నారని తెలంగాణ పి సి సి చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. 20 శాతం భూమిని రాసిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు అనుమతులు ఇచ్చేస్తున్నారని రేవంత్ దుయ్యబట్టారు. ఈ భూ దందా వెనకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ పార్క్ అయిన కేబీఆర్ పార్క్ చుట్టూ అక్రమ నిర్మాణాల కోసం నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. కేబీఆర్ పార్క్ సమీపంలో గతంలో నిర్మాణాలు ఈ స్థాయిలో లేవని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే పెరిగాయని ఆయన పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## సాయం చేయాలని భారత్ కు ఉక్రెయిన్ అభ్యర్థన



ఢిల్లీ: మానవతా సాయం కోరుతూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశారు. రష్యా దాడితో సంక్షోభంలో చిక్కుకుపోయిన ఉక్రెయిన్.. సాయం కోసం భారత్ కు అభ్యర్థన చేసింది. ఈ లేఖ గురించి భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఏడాదికిపైగా ఉక్రెయిన్ పై రష్యా దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ ఉప మంత్రి ఎమినే జపరోవా భారత్‌లో పర్యటిస్తున్నారు. ప్రధాని మోడీని ఉద్దేశించి జెలెన్‌స్కీ రాసిన లేఖను ఆమె విదేశాంగ శాఖకు అందించారు. వైద్య సామాగ్రి వంటి అదనపు మానవతా సాయం అందించాలని లేఖలో కోరారు. అందుకు భారత్ ముందుకువచ్చిందని వెల్లడిస్తూ మన విదేశాంగ సహాయ మంత్రి మీనాక్షి లేఖి ట్విటర్‌లో స్పందించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు భారత్ నుంచి ఎమినే జపరోవా మరింత సహకారాన్ని కోరారు. ప్రధాని మోడీ, ఇతర ఉన్నతాధికారులు తమ దేశంలో పర్యటించాలని కోరారు. అయితే.. ఇతర దేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాల విషయంలో సూచనలు చేసే స్థితిలో తమ దేశం లేదన్నారు. రష్యా నుంచి భారత్ భారీ స్థాయిలో చమురు దిగుమతి చేసుకుంటోన్న విషయం తెలిసిందే. యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఈ దిగుమతులు పెరిగాయి.

## చివరి రక్తపు బొట్టు వరకు....

# దేశం కోసం పోరాడాలి: కేసీఆర్



హైదరాబాద్ : ఈ దేశం మనందరిది.. చివరి రక్తపు బొట్టు వరకు దేశం కోసం పోరాడాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. ఆవేశంతో కాదు.. ఆలోచనతో ఈ దేశాన్ని కాపాడుకుందాం. దేశాన్ని కాపాడుకునేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు న్యాయమే గెలుస్తుంది. గంగాజమునా తెహజీబ్ సంస్కృతి విశిష్టమైంది అని కేసీఆర్ పేర్కొన్నారు. ఎల్‌బీ స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 9 ఏండ్ల కిందట తెలంగాణ అంటే వెనుకబడింది అనేవారు. ఇప్పుడు అభివృద్ధిలో మన దరిదాపుల్లో ఏ రాష్ట్రం కూడా లేదు. తలసరి ఆదాయం తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మైనార్టీలకు పదేండ్లలో కాంగ్రెస్ ఖర్చు చేసింది కేవలం రూ. 1200 కోట్లు మాత్రమే. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మైనార్టీల కోసం గత 9 ఏండ్లలో రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం అని తెలిపారు. మనం అభివృద్ధి చెందుతున్నంతగా మిగతా రాష్ట్రాల్లో అభివృద్ధి లేదు. తాగు, సాగు నీరు, కరెంట్ సమస్యలు పరిష్కరించుకున్నాం. మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీకి ఘనస్వాగతం లభించింది. దేశం కూడా మనలాగే అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని కేసీఆర్ స్పష్టం చేశారు.

## ఈడీ అధికారులను కలిసిన రఘునందన్.. సుఖేష్ చాట్ ఆధారంగా ఫిర్యాదు



హైదరాబాద్ :బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో సుఖేష్ చంద్రశేఖర్ చాట్ పై ఈడీ అధికారులను బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కలిశారు. సుఖేష్ చాట్ ఆధారంగా రఘునందన్ ఈడీకి ఫిర్యాదు చేశారు. 6060 రెంజ్ రోవర్ కార్ నెంబర్ ఎవరిదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సుఖేష్ చంద్రశేఖర్ పై బీఆర్ ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని రఘునందన్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యలయాన్నే మనీలాండరింగ్ సెంటర్ గా చేశారని ఆయన ఆరోపించారు. సుఖేష్ చంద్రశేఖర్ ను మళ్లీ అదుపులోకి తీసుకుని విచారించాలని రఘునందన్ డిమాండ్ చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన సుఖేష్ చంద్రశేఖర్ ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్నాడు. ఎమ్మెల్సీ కవితతో వాట్సాప్ చాటింగ్ వివరాలు అంటూ 20 పేజీల లేఖను.. తన లాయర్ ద్వారా విడుదల చేశారు సుఖేష్. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, సత్యేంద్రజైన్ ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో 15 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తన లేఖలో స్పష్టం చేశాడు సుఖేష్. ఎమ్మెల్సీ కవిత పేరును.. తన ఫోన్ నెంబర్ లో కవిత అక్క టీఆర్ఎస్ పేరుతో సేవ్ చేసుకున్నాడు. కవితతో చాటింగ్ చేసినట్లు చెబుతున్న ఆరు పేజీల చాట్ వివరాలను వెల్లడించాడు సుఖేష్. అక్కా.. అక్కా అంటూ పరుమార్లు తెలుగులోనూ చాట్ చేయటం విశేషం.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

# డి 9 గ్యాంగ్ ను వదిలే ప్రసక్తే లేదు: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కేబీఆర్ పార్క్ సమీపంలో వున్న పురాతన భవనాన్ని కూలగొట్టి.. అక్కడ భారీ అపార్ట్‌మెంట్ కట్టడానికి అనుమతులు ఇచ్చారని చెప్పారు. ఇందుకోసం ఓ పత్రిక యజమానికి 2700 గజాల స్థలాన్ని రాయించుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆ పత్రిక అసలు ఓనర్ కేసీఆరేనని ఆయన పేర్కొన్నారు. కేబీఆర్ పార్క్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లలో నిర్మాణాలకు ప్రత్యేక నిబంధనలు వున్నాయని రేవంత్ చెప్పారు. ఇక్కడ నాలుగు నుంచి ఐదు అంతస్తుల భవనాలు కట్టడానికే అనుమతులు వున్నాయని ఆయన తెలిపారు. 21 అంతస్తుల అపార్ట్‌మెంట్ వల్ల ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జాం అవుతుందని.. అంతేకాకుండా, అక్కడే పెట్టే ఏసీల వల్ల కేబీఆర్ పార్క్‌కు వచ్చే అరుదైన పక్షుల మనుగడ ప్రమాదంలో పడుతుందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం కాపాడిన నగరాన్ని కేసీఆర్ నాశనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు

# విషాదం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసులు కేవలం ప్రజాప్రతినిధులకు రక్షణపై దృష్టిపెట్టారని, కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తలు పటాసులు పేల్చే సయమంలో వద్దని వారించే వారెవరూ లేరని చెబుతున్నారు. ముందుగానే పోలీసులు పటాకులు కాల్చొద్దని హెచ్చరించి ఉంటే .. ఇంతంటి ఘోరం జరిగి ఉండేది కాదని కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రమాదంపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

**ప్రమాదానికి, మీటింగ్ కు సంబంధం లేదు : ఎంపీ నామా**

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి, సిలిండర్ పేలుడు ఘటనకు ఎలాంటి సంబంధం లేదని ఎంపీ నామా నాగేశ్వర్ రావు చెప్పారు. తాము ఏర్పాటు చేసుకున్న మీటింగ్ కు 200 మీటర్ల దూరంలో ప్రమాదం జరిగిందన్నారు. మీటింగ్ ప్రారంభయ్యే సమయంలో తామంతా స్టేజీపై ఉన్నామని, అప్పుడే సిలిండర్ పేలిందని తనదైన స్టైల్లో చెప్పుకొచ్చారు. అంతేకాదు.. ఎండల తీవ్రత వల్ల గ్యాస్ సిలిండర్ పేలి ఉండొచ్చన్నారు. చిన్న గుడిసెలో ఉన్నటువంటి గ్యాస్ పేలడం వల్లే ప్రమాదం జరిగిందని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తప్పనిసరిగా బాధితులను ఆదుకుంటామని ఎంపీ నామా చెప్పారు. బాణాసంచా కాల్చడం వల్లే ప్రమాదం జరగలేదని మాత్రం చెప్పే ప్రయత్నం చేశారు. గుడిసెలో సిలిండర్ ఉన్న విషయం ఎవరికీ తెలియదన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ కు కూడా తరలించాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను ఆదేశించామన్నారు.

**ఆదుకుంటాం : ఎమ్మెల్యే రాములు నాయక్**

బాణా సంచా వల్లే సిలిండర్ పేలిందని తాము ఇప్పుడే చెప్పలేమని ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. "సంతోషంలో కార్యకర్తల బాణాసంచా కాలుస్తుంటారు. నిర్లక్ష్యం మాత్రం ఏమీ లేదు. బాధితులను తప్పనిసరిగా ఆదుకుంటాం. ప్రస్తుతం ఈ విషయంలో అందరూ స్పందించాలె. ప్రమాదం ఎలా జరిగిందన్న విషయం దర్యాప్తులో తేలుతుంది" అని చెప్పుకొచ్చారు.

## ఖమ్మంపాడు లో ముస్లిం సోదరులకు మువ్వా రామకృష్ణ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



మధిర :మండలం ఖమ్మంపాడు గ్రామంలోని మసీదులో రంజాన్ మాసం పురస్కరించుకొని మువ్వా రామకృష్ణ లక్ష్మీ దంపతుల కుమారుడైన మువ్వా ముఖేష్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా ఖమ్మంపాడు ముస్లిం సోదరులందరికీ మసీదులో మువ్వా రామకృష్ణ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు మువ్వా రామకృష్ణ, సామినేని జానయ్య, కళ్యాణపు రాజా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మువా రామకృష్ణను ఖమ్మంపాడు ముస్లిం సోదరులు అభినందించారు

## మండుతున్న ఎండలు..

హైదరాబాద్: తెలంగాణవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపుదుతున్నాడు. ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం వణికిపోతున్నారు. రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. మరో వైపు బుధవారం నుంచి మరో ఐదు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించింది. సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. మరో వైపు రాష్ట్ర ఉష్ణోగ్రతలు సైతం స్వల్పంగా పెరిగాయి.

## కార్పొరేట్ వైద్యం మన సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అందించిన నవయుగ అభివృద్ధి ప్రదాత మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 12 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి నందు మోకాలి చిప్ప మార్పిడి శస్త్రచికిత్స ను ప్రభుత్వ వైద్యుల బృందం విజయవంతంగా నిర్వహించారు. మిర్యాల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయసుగల రామతార అనే వ్యక్తి కి వయస్సు రీత్యా వచ్చిన కుడి కాలు మోకాలి నొప్పి కారణంగా నడవలేక భాధలు పడుతున్న వేళ సూర్యాపేట జనరల్ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం వచ్చాడు. మోకాలి చిప్ప మార్పిడి అనివార్యం కావడంతో వైద్యుల బృందం విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీధర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన శస్త్రచికిత్స లో వైద్యులు డాక్టర్ సుధీర్, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రీనివాస్ హెచ్ వొడి, డాక్టర్ గీత హెచ్ వోడి ఎనస్తీషియా డాక్టర్ గిరిధర్ పాల్గొన్నారు. ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో ఐదు లక్షల రూపాయలు ఖర్చయ్యే శస్త్రచికిత్సను ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఉచితంగా నిర్వహించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## దేశంలోనే మోడల్ పట్టణంగా సూర్యాపేట ను తీర్చిదిద్దుతా: మంత్రి జగదీష్ రెడ్డి





సూర్యాపేట జిల్లా ఏప్రిల్12 :సూర్యాపేట పట్టణాన్ని దేశంలో నే నంబర్ వన్ గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణం లోని 15 వ వార్డ్,34 వార్డ్ లలో ప్రజల రాకపోకల సౌకర్యార్థం మూసీ, నాలా కాలువల పై 54లక్షల వ్యయం తో నిర్మించ నున్న నూతన కల్వర్ట్ బ్రిడ్జి లకు మంత్రి జగదీష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయ వార్డ్ లకు వెళ్ళిన మంత్రి కి మహిళలు హారతి నివాళుల తో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పార్టీల కు అతీతమైన అభివృద్ధి నే ఎజెండా గా బీఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో సూర్యాపేట పట్టణం లో సాగుతున్న అభివృద్ధి పనులలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. 2014 కు ముందు ప్రస్తుతం సూర్యాపేట లో ఉన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని కోరారు.. సూర్యాపేట ను నందనవనం గా మార్చడమే తన లక్ష్యం అన్న మంత్రి, ఈ రోజు శంకుస్థాపన చేసిన బ్రిడ్జి లను నెల రోజులు లోపు పూర్తి చేసి ప్రజల కు అందుబాటు లోకి తీసుకు రావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.పట్టణాలకు నూతన హంగులు వస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి- సంక్షేమ పథకాలను రెండు కళ్ళలాగా చూస్తూ ముందుకు వెళ్తుందన్నారు. కోట్లాది రూపాయల నిధులతో పట్టణాల అభివృద్ధి చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీల్లో కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యమాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి తో సెల్ఫీ దిగడానికి స్థానిక మహిళలు పోటీ పడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ అన్నపూర్ణ, మున్సిపల్ కమీషనర్ రామానుజుల రెడ్డి,వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభయ్, మడిపల్లి విక్రమ్, భరత్ మహాజన్, జ్యోతి కరుణాకర్, రంగినేని లక్ష్మన్ రావ్, పట్టణ బీఆర్ ఎస్ అధ్యక్షులు సవరాల సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, రాష్ట్ర కార్యదర్శి వై. వీ, రాష్ట్ర నేతలు ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారయణ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు

**స్వేచ్ఛ హక్కుల ప్రదాత**

**యువత ఆయన అడుగుజాడల్లో నడవాలి**

**అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణలోపాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే కాల యాదయ్య**





చేవెళ్ల ఏప్రిల్ 12, (ప్రజాపాలన):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం సీతారాంపూర్, చేవెళ్ల మండలంలోని అల్లవాడ నేలట గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ గ్రామానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య పాల్గొన్నారు. అంబేద్కర్ గారి నూతన విగ్రహానికి పూలమాలలు వేసి రంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్ర విగ్రహం ఏర్పాటుచేసిన, అంబేద్కర్ సంఘాల నాయకులకు ప్రజలకు ఆకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే, చిన్న రాష్ట్రాలుగా ఏర్పడితేనే అష్టమ అభివృద్ధి చెందుతుందని అందులో పొందుపరచడం వల్లనే తెలంగాణ రాష్ట్రం సహకారమైందనిఅన్నారు. అంబేద్కర్ నూతన విగ్ర నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. యువత ఆ మహనీయుని ఆశయ సాధన కోసం కృషి చేయాలని, వెనుకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని, వారి ఆలోచన విధానాలు ఎంతో గొప్పవని, అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను, ముందుకు తీసుకెళుతున్నాడని అన్నారు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని, వెనుకబడిన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమన్నారు. దళితుల అభివృద్ధి కోసం దళిత బంధువు అనే సంక్షేమ కార్యక్రమాల ద్వారా వారు ఆర్థికంగా పెరగడానికి ఈ పథకం ప్రవేశపెడుతున్నామని, ఈ పథకం ద్వారా ప్రతి దళిత లబ్ధిదారునికి ఒక్కరికి లక్షల రూపాయలు ఇస్తామని, అనేక సంక్షేమాల ద్వారా తెలంగాణ వృద్ధులు ముందుందని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన 125 అడుగుల విగ్రహం ప్రపంచంలోకెల్లా ఎత్తైనదని, ఈ యొక్క విగ్రహం ఈనెల 14 తారీఖున అంబేద్కర్ జయంతి రోజున ఏం కేసీఆర్ ఆవిష్కరిస్తారని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపిటిసిలు సర్పంచులు వార్డ్ మెంబర్లు మార్కెట్ కమిటీ చైర్మన్లు డైరెక్టర్లు వివిధ మండలాల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేట బిఆర్ఎస్‌లో చేరికల జోరు

**మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన వంద మంది బిజెపి , కాంగ్రెస్ కార్యకర్తలు**



సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 12: దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ సర్కారు తెలంగాణలో అమలు చేస్తున్నదని సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని కుడ..కుడ , కోమటి కుంట కు చెందిన 100మంది యువకులు కాంగ్రెస్ , బిజెపి లను వీడి మంత్రి జగదీష్ రెడ్డి సమక్షం లో బీఆర్ ఎస్ లో చేరారు.. గులాబీ కండువా కప్పి సాదర స్వగతం పలికిన మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను రెండు కళ్ల లా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత గా బలోపేతం చేయడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. గ్రామాలు , పట్టణాలలో ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. గతంతో పోలిస్తే గ్రామాలలు , పట్టణాల్లో అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తున్నదన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేక బిజెపి, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రతి కార్యకర్త తిప్పికొట్టాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటనాని , నూతనంగా చేరిన ప్రతీ ఒక్కరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ ఎస్ నాయకులు గుర్రం సత్యనారయణ రెడ్డిర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బొమ్మాగాని వెంకటయ్య



సూర్యాపేట జిల్లా ఏప్రిల్12 : తన సోదరుడు బోమ్మగాని ధర్మ బిక్షం గారి బాట లో నడుస్తూ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బొమ్మాగాని వెంకటయ్య గారు అని సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో స్వర్గస్తులైన స్వాతంత్ర్య సమరయోధులు బొమ్మగాని వెంకటయ్య భౌతిక కాయానికి మంత్రి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కమ్యూనిస్ట్ జీవన విధానాన్ని ఆస్వాదించిన మహనీయులు వెంకటయ్య గారు అని ఆయన మరణం సమాజానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని మంత్రి అన్నారు. మంత్రి వెంట బీఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వీ, జడ్పీ వైస్ చైర్మన్ గోపగానీ వెంకట్ నారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణమ్మ, వైస్ చైర్మన్ కిషోర్, అనంతుల దుర్గా ప్రసాద్ ,కమ్యూనిస్ట్ నేతలు ఉన్నారు.

## జై జగన్ " అంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యావత్ బీసీలు



ఎన్టీఆర్ జిల్లా ఏప్రిల్ 12 : బీసీలు కుల గణన లకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూల స్పందనకు బీసీ సంఘాలు, హర్షద్వానాలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు చేనేత విభాగం పెంటి శ్రీనివాసరావు ఓ ప్రకటనతో తెలుపుతూ భారతదేశంలో ఇంతవరకు ఎవరు చేయనటువంటి , చారిత్రాత్మక నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవటం ,చాలా సంతోషకరమని, ఎన్నో ఏండ్లుగా వివిధ బీసీ సంఘాలు సామాజిక న్యాయం కోసం ,రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశాల మేరకు చట్టసభల్లో, బీసీలకు న్యాయం. చేయాలని ఎన్నో ఏళ్ల కృషిని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపడం. అలాగే కేంద్రంలో పార్లమెంట్లో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ప్రైవేట్ బిల్లుని బీసీల కొరకు ప్రవేశ పెట్టడం. ఇవన్నీ వైయస్సార్ ప్రభుత్వం తీసుకున్నటువంటి విప్లవత్తమైన నిర్ణయాన్ని అలాగే రాష్ట్ర ప్రభుత్వం బీసీల పక్షపాతని బీసీలకు ఉప ముఖ్యమంత్రి, రాజ్యసభ ,ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలకు. మరియు స్థానిక సంస్థల్లో బీసీలకు సముచిత స్థానాన్ని,కల్పించడం మనందరికీ తెలిసిన విషయమే, కాబట్టి రాబోయే రోజుల్లో చట్ట సభల్లో బీసీలకు " మేమంతో మాకంత అనే నినాదం" అత్యధికమైనటువంటి బీసీలు కు కేటాయించటానికి ,విద్య ,ఉద్యోగ, ఉపాధి ,రంగాల్లో ,బీసీల వాటా ఏంటో ఈ కులగణన వల్ల తేలుతుందని. సమాజంలో సమానత్వంలో మేమేంటో మాకెంతో అనేటటువంటి ఆర్థిక అసమాన తలు ను విశ్లేషించుకోవడానికి ,ఒక విధంగా కులగణన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని .ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం ఎంతో అభినందనీయమని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీల పక్షపాతని" జై జగన్ "అని "జై జై జగన్ "అని జయహో జగన్ అని వివిధ బీసీ సంఘాలు సంఘీభావాన్ని తెలుపుతున్నాయని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు.

## సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ కళాశాల ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, నిరంజన్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా :తంగళ్లపల్లి మండలం జిల్లెల సమీపంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కళాశాల నూతన భవన సముదాయాలను మంత్రులు కేటీఆర్, నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం భవన సముదాయాలను పరిశీలించారు. మంత్రుల వెంట అతిథులుగా శాసనసభా సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేశ్‌బాబు, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరయ్యారు.

2018 నుంచే తరగతులు

2018 ఆగస్టు 9న తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో వ్యవసాయ కళాశాల భవనాల సముదాయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే ఏడాది పీజేటీఎస్‌ఏసీ ఆధ్వర్యంలో ఎంసెట్ ద్వారా విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభం కాగా, సర్దాపూర్‌లోని వ్యవసాయ పాలిటెక్నిల్ కళాశాలలో తరగతులను ప్రారంభించారు. మొదటి బ్యాచ్‌లో 56 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందగా, వారు 2022 ఆగస్టులో వ్యవసాయ డిగ్రీలో పట్టభద్రులయ్యారు.

## జై భారత్ మంచిర్యాల బహిరంగ సభకు భారీగా ప్రజలు తరలిరండి: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్



మధిర, ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి: బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర నియోజకవర్గ స్థాయి మండల అధ్యక్షులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ రాపోల్ జయప్రకాష్ విచ్చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరంతరం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారికి మద్దతుగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర మంచిర్యాల చేరుకున్న సందర్భంగా ఈనెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు మధిర నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్న ప్రధాని మోడీని ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ పట్ల బిజెపి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఆదాని ఆస్తులపై జేపీసీ వేయాలని కోరిన రాహుల్ గాంధీని సభలో లేకుండా చేసే కుట్రలో భాగమే ఈ అనర్హత వేటు అని పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీకి మద్దతుగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు యనమల రేవంత్ రెడ్డి, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్,ఏఐసీసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు చాటి చెప్పడానికి నిర్వహించే బహిరంగ సభకు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మధిర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు,జిల్లా నాయకులు కన్నెబోయిన గోపి, పేంద్రా అంజయ్య , బండారు నరసింహారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, బిట్రా ఉద్దండయ్య, షేక్ జహంగీర్, పగిడిపల్లి డేవిడ్, రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, బాజీలి మొదలగు వారు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యను తీవ్ర సమస్యగా పరిగణించాలి: వైయస్సార్ టిపి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 12(ప్రజాపాలన,ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగుల సమస్యలను తీవ్ర సమస్యలుగా పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారం నిర్ణయాలు తీసుకోవాలని వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యల కోసం బుధవారం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో నియామకాలు జరగకపోవడం దారుణం అన్నారు. 2014 లో రాష్ట్రం ఆవిర్భవించాక నిరుద్యోగుల సమస్యలపై ఇలాంటి కార్యచరణ రూపొందించలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం యువత తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సాధించుకున్న రాష్ట్రంలో నిరుద్యోగులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం, దీనితో అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు గుడి కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పేపర్ లీకేజీలు, లిక్కర్, కబ్జాలు, మాఫియాల రాజ్యం, కొనసాగుతుందని ఎద్దేవ చేశారు. నిరుద్యోగుల సమస్యలపై వైయస్సార్ టిపి ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ నాయకులు పెద్దపెల్లి కిషన్ రావు, నాగోరావ్,షాకీర్, వహీద్ ఖాన్, సందీప్, నారాయణ, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సిఆర్‌ఎంఫీ సహాయం అందజేత



జన్నారం, ఏప్రిల్ 12, ప్రజాపాలన: ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్ సిఆర్‌ఎంఫీ ఐదు లక్షల సాంక్షన్ సహాయం పత్రాన్ని యట రాజన్న కు అందజేశారు. మండలంలోని జన్నారం గ్రామానికి చెందిన యాట రాజన్న కూతురు స్వాతి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ చిన్నారి వైద్యానికి ఐదు లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతాయని, ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆ చిన్నారి తండ్రి నిరుపేద కుటుంబానికి చెంది అంత డబ్బు ఖర్చు పెట్టలేక బాధపడుతూ ఉండగా, చిన్నారి ఆసుపత్రి ఖర్చు విషయమై ఆ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ జంగం రవి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. చిన్నారి ఆసుపత్రి పత్రాలను సిఆర్‌ఎంఫ్ కు ఎమ్మెల్యే అందచేశారు. అనంతరం చిన్నారి ఆసుపత్రి ఖర్చుల కోసం విడుదలైన సిఆర్‌ఎంఫ్ ఐదు లక్షల శాంక్షన్ పత్రన్ని చిన్నారి తండ్రి రాజన్నకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు.

## మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీగా రాజీనామాలు



బోనకల్, ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు భారీగా బీఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినందుకు నిరసనగా పొంగులేటి వెంటే మా పయనం అంటూ బోనకల్ మండలం లోని ఆ పార్టీ ప్రజాప్రతినిదులు,పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు సుమారు 250 మంది రాజీ నామాలు చేసినారు. రాజీనామా చేసిన వారిలో బోనకల్ సర్పంచ్ బుక్కా సైదా నాయక్, బోనకల్ ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ, రాపల్లి సర్పంచ్ మందడపు తిరుమలరావు, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, ఆళ్ళపాడు గ్రామ ఉపసర్పంచ్ మలాది గంగమ్మ, రావినూతల సొసైటీ డైరెక్టర్ తోటకూర వెంకటేశ్వర్లు, బోనకల్ మండల రైతు సమన్వయ సమితి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, చావా లక్ష్మణరావు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కళ్యాకపు నాగేశ్వరరావు,కోయినేని ప్రదీప్,బండి వెంకటేశ్వర్లు, ముష్టికుంట్ల గ్రామ పంచాయితీ వార్డ్ మెంబర్ బోయినపల్లి మురళి,సాధినేనిరాంబాబు,బీరెల్లి కృష్ణ,గోడుగు కృష్ణ,భాగం నాగేశ్వర రావు,కోరివి సురేష్,ఊటుకురి బాలకృష్ణ,బంధం తిరుపతి రావు, గుగులోతు రాములు,గాలికృష్ణ,కోమ్మినేని నాగేశ్వరరావు, వడ్డే పోయిన సతీష్, మోదుగు కోటయ్య, ఇరుగు కృష్ణ, బీరెల్లి వాసు, చింతలచెరువు లక్ష్మీనారాయణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, గాలి రాము, చిగురుపాటి కృష్ణ, షేక్ పాషా, చిలకా శివ, భాగం మురళి, పరస గాని గోపి, పెద్ద బీరవల్లి సొసైటీ డైరెక్టర్ చిలకా దాసు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేశారు.

## టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభలో పెను ప్రమాదంలో మరణించిన వారి కి రూ కోటి ఇవ్వాలి



అశ్వారావుపేట ప్రజా పాలన (ప్రతినిధి)ఏప్రిల్ 12: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో టిపి సిసి సభ్యురాలు వగ్గేల పూజ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు లో టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న సందర్భంగా బాణాసంచా కాల్చిన ఘటనలో గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించినారు మరియు 10 మందికి కాళ్లు చేతులు విరిగి పడిపోయినాయి దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారికి కోటి రూపాయలు, కాళ్లు చేతులు విరిగిన వారికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని మరియు బాధిత కుటుంబీకుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని టిపిసిసి సభ్యురాలు వగ్గేల పూజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూసి పాండురంగ మాట్లాడుతూ ఇల్లు కాలిపోయిన వారికి కాళ్లు చేతులు విరిగిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అత్యుత్సాహం వలన ఈరోజు ఈ పెను ప్రమాదం జరిగిందని ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకూడదని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు మహేష్, ఆసుపాక ఎంపీటీసీ వగ్గేల అనసూయ,వూకే ముత్తయ్య,వల్లి రాంబాబు. తదితరులు పాల్గొన్నారు

## జెడ్పీటీసీకి వినతి పత్రం అందజేసిన కార్యదర్శులు



జన్నారం, ఏప్రిల్ 12, ప్రజాపాలన: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన కు వినతి పత్రం అందజేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తి అయిన సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కేక్ కట్ చేసి సెలెబ్రేషన్స్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయని యెడల ఈ నెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కార్యాచరణ చేపట్టుతామని కార్యదర్శులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వినయ్ కూమర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జాడి గంగాధర్, ఎంపీటీసీ ఫొరం అధ్యక్షులు యండి రియజుద్దీన్, ఎంపిడిఓ అరుణ రాణి, ఎంపీఓ రమేష్, అధికారులు, నాయకులు జన్నారం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత త్రాగునీరు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



వేడిపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిడిపి నిధుల ద్వారా రూ 3 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్ ఫర్ ఆర్ ఓ ప్లాంట్ సురక్షిత త్రాగునీరు కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బీపీ, షుగర్ రోగాస్తులకు అందించే ఎన్సీడీ కిట్లను ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో నారాయణరావు, ఉప్పల్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్, కార్పొరేటర్ బాన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్, డాక్టర్ సౌందర్యలత, మెడికల్ సూపర్వైజర్ భోగ ప్రకాష్ పాల్గొన్నారు.

## ఐకెపి,విఓఏ,లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి




ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్12(ప్రజాపాల, ప్రతినిధి) : రాష్ట్రంలో సర్ఫ్ సంస్థలలో గత 20 సం గా గ్రామీణ స్థాయిలో 17965 మంది విఓఏ,లు పనిచేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాలలో నుండి పేద మహిళలు, ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తున్నామని, వీరికి అన్ని రకాల లోన్స్ ఇప్పించడం, తిరిగి బ్యాంకులకు, సక్రమంగా కట్టించడం చేస్తున్నామన్నారు. ఇంత కీలకమైన పనులు చేస్తున్న విఓఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర డిమాండ్లతో ఈనెల 17న జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని, ఐకెపి, విఓఏ,ల సంఘం(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందని అన్నారు. ఈ సమ్మెకు ప్రజా సంఘాలు, ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షడుగిరి గౌడ్, మేరా సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి మురళి, జాడి బాబు, ఆత్మకూరి చిరంజీవి, దుర్గం దినకర్, జ్యోతి, సునిత, తదితరులు పాల్గొన్నారు.

## హెట్రో డ్రగ్స్ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్లో పుల్లారెడ్డి కళాశాల విద్యార్థుల ప్రతిభ



మధిర ,ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి: బుధవారం హెటిరో డ్రగ్స్, హైదరాబాద్ హ్యూమన్ రిసోర్సెస్ డిపార్ట్మెంట్ వారు వారిచే నిర్వహించిన శీలం పుల్లారెడ్డి క్యాంపస్ నియామకాలలో ఎంపికైన విద్యార్థులతో మేనేజ్మెంట్ శీలం పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ ,పీజీ కళాశాలలో హెట్రో డ్రగ్స్ వారు నిర్వహించినటువంటి క్యాంపస్ ప్లేస్ మెంట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి 176 మంది విద్యార్థులు హాజరైనారు. వారి సామర్థ్యములను పరిశీలించిన ఎక్స్పర్ట్స్ టీమ్ మెంబర్స్ మొదటి విడతగా 46 మంది విద్యార్థులను సెలెక్ట్ చేసినారు. మిగిలిన వారిలో సుమారు 40 మందినకి త్వరలో నియామక పత్రాలు అందిస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంపస్ నియామకాల లో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు శీలం పుల్లారెడ్డి మెమోరియల్ కాలేజ్ డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ కర్నాటి మాధవరెడ్డి, అధ్యాపకులు వేల్పుల నాగరాజు, గడ్డం శ్రీహరి, అభినందనలు తెలిపారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

గురువారం 13, ఏప్రిల్ 2023

## ఫూలే స్ఫూర్తి నేడెక్కడ?

19వశతాబ్దంలో క్రియాశీలక సామాజిక ఆలోచనపరులు మహాత్మా జ్యోతిరావు ఫూలే. అక్షరాలను ఆయుధంగా చేసుకొని సమాజంలోని అణగారిన వర్గాలైన గ్రామస్థులు, రైతులు, కార్మికులు, మహిళలకు మానవ హక్కులను కల్పించడం కోసం జీవితమంతా పోరాడారు. జ్యోతిరావు ఫూలే పాశ్చాత్య దేశాల్లోని ప్రజాస్వామ్య విలువలను, సంస్కృతిని, జీవన విధానాన్ని అధ్యయనం చేశారు. థామస్ పైన్ రాసిన 'రైట్స్ ఆఫ్ మాన్' పుస్తకం ద్వారా ప్రభావితం అయ్యారు. అమెరికా స్వాతంత్ర్య పోరాటం కూడా ఆయనను ఎంతో ప్రభావితం చేసింది. మానవతా విలువలైన స్వేచ్ఛ, సమానత్వం గురించి ఆయన చేత లోతుగా ఆలోచింపజేసింది. సమాజంలో పేరుకుపోయిన మూఢవిశ్వా సాలకు, అజ్ఞానానికి కారణమైన బ్రాహ్మణాధిక్యతను కూకటివేళ్ళతో పెకిలించాలంటే విద్యయే సరైన మార్గం అని నిర్ణయించుకున్నారు ఫూలే. విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలన్న ఆశయంతో అణగారినవర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి చైతన్యపరిచారు. విద్యావ్యాప్తి కోసం ఆజన్మాంతం ఆధిపత్య వర్గాలతో అక్షర యుద్ధం చేశారు. బ్రాహ్మణాధిక్యతను వ్యతిరేకించవలసిందిగా సామాన్యులని ప్రోత్సాహించారు. కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి వారి సాధికారత కోసం కృషి చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని ఫూలే భావించారు. మొదట సమానత్వం, మానవ విలువలు తన ఇంటి నుంచే ప్రారంభం కావాలని నిరక్షరాస్యురాలైన సహచరి సావిత్రి బాయి ఫూలేకు విద్యాబుద్ధులు నేర్పి సఫలీకృతుడయ్యారు. ఆనాటి సమాజ పితృస్వామ్య, బ్రాహ్మణ సంబంధాలకు ఆదర్శ దంపతులిద్దరూ సవాలు విసిరారు. వితంతువులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను తెలుసుకొని వారి కోసం ఆశ్రమాన్ని స్థాపించారు. వితంతు మహిళలలకు క్షౌరం చేసే ఆనవాయితీకి స్వస్తి పలకాలన్నారు. శిశుహత్యలు, బాల్యవివాహాల నివారణ కోసం ప్రత్యేక చొరవ తీసుకొని అండగా నిలబడ్డారు. జ్యోతిరావు ఫూలే రచనలు ఆ కాలం నాటి వైవాహిక పద్ధతులను సవాలు చేశాయి. స్త్రీ, పురుష లింగ వివక్షతను ఫూలే విమర్శించారు. స్త్రీ పురుషుల్లో స్త్రీలే ప్రకృతిపరంగా ఆధిపత్యం కలవారు. స్త్రీ నిస్వార్థ హృదయంతో అందరిని సంరక్షిస్తుంది. ఆమె పడుతున్న అగచాట్లను, ఆమె పట్ల కొనసాగుతున్న వివక్షను ఫూలే ముక్తకంఠంతో ఖండించారు. ఫూలే ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, హక్కులు కావాలని నినదించారు. కార్మికుల, రైతుల, మహిళల హక్కుల కోసం అలుపెరుగని పోరు చేశారు. ప్రత్యేకంగా పత్రికల ద్వారా భావ ప్రచారం చేసి వారిలో ప్రశ్నించే తత్వాన్ని పెంచారు. శూద్ర వర్గంపై ఆధిపత్య వర్గాల దోపిడీని బయట పెట్టారు. ఆ వర్గంపై భావజాల దాడిని తీవ్రంగా ఖండించారు. వేదాలు, మతం పేరుతో వారిపై కొనసాగుతున్న ఆధిపత్య ధోరణులను నిరసించారు. వారిలో ఆత్మగౌరవాన్ని నింపి, చైతన్య జ్వాలలను రగిలించారు. మలినమైన మానవ మస్తిష్కాలను తన అక్షరాలతో శుభ్రపరిచారు. అజ్ఞానం, బానిసత్వపు ఆనవాళ్ళు ఉన్న నాటి సమాజంలో తన సామాజిక తాత్విక చింతన ద్వారా సమతా సమాజ వికాసం కోసం పరితపించారు. సమానత్వ ఆకాంక్ష, మానవ విలువల పెంపుదలను లక్ష్యంగా ప్రకటించుకొని పీడిత ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారు. కుల మత ద్వేషాలను దుయ్యబట్టారు. కాని నేడు ఆ స్ఫూర్తి కొరవడింది. ఆనాడు అనాగరికమైన అజ్ఞానం నుంచి నాగరికమైన మానవవికాసం కోసం కృషి జరిగితే, నేటి పాలకులు కరోనా సమయంలో వ్యవహరించిన తీరును బట్టి సమాజం మరలా అజ్ఞానం వైపు పయనిస్తున్నట్లు అనిపిస్తుంది. భారతదేశం వైజ్ఞానిక విప్లవం సాధించింది అని చెప్పుకునే పాలకులు ప్రజల చేత చప్పట్లు కొట్టించడం, లైట్లను ఆర్పివేయడం వంటి విధానాలు చేపట్టడం ఏ నాగరిక అభివృద్ధికి నిదర్శనం? మతం పునాదుల మీద రాజకీయాలు నడవాలన్నది నేటి పాలకుల లక్ష్యం. ఏ కుల, మత జాడ్యాలను ఫూలే నిరసించాడో దానికి భిన్నంగా ఈనాటి పాలకులు ఆ కుల పునాదులపై జరిగే అభివృద్ధే నిజమైన అభివృద్ధి అని, అదే నిజమైన సంక్షేమం అని ప్రగల్భాలు పలుకుతున్నారు. విద్యా వికాసం చెందాల్సిన చోట నేటి పాలకుల హయాంలో నేరమే రాజ్యమేలుతున్నది. హక్కులు అడగాల్సిన చోట రక్షణ కోరవలసి వస్తున్నది. మహిళలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల ఆత్మగౌరవం అటకెక్కింది. మానవతా వాదాన్ని మరిచి మానవ విలువలు లోపించిన మనుధర్మాన్ని అమలు చేస్తున్నారు. ఇదేనా ఫూలే స్ఫూర్తి! అణగారిన వర్గాల రక్షణ కోసం రాజ్యాంగంలో కల్పించిన రక్షణలకు, రిజర్వేషన్లకు మంగళం పాడుతున్నారు. ప్రపంచానికి లౌకిక విలువలను నేర్పిన నేల మీద మతం ఊడలై బుసలు కొడుతున్నది. విజ్ఞానానికి నెలవైన విశ్వవిద్యాలయాలు యంత్రాల మెదళ్లను తయారు చేసే కేంద్రాలుగా మారాయి. ఏ విద్యా అవకాశాలు ఐతే నిమ్న వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతాయని ఫూలే భావించారో అది నేడు కార్పొరేట్ కబంధ హస్తాలలో చిక్కుకుంది. ఆత్మ గౌరవం కోసం కులం లేని సమతా సమాజం నిర్మాణం కోసం ఫూలే ఆలోచనలు చేస్తే నేటి పాలకులు కులం పునాదుల మీద విభజించి పాలిస్తున్నారు. సామాజిక వివక్షతలను పెంచి పోషిస్తున్నారు. ఇలాంటి చర్యలన్నీ ఫూలే స్ఫూర్తికి విరుద్ధం.మనం ప్రపంచ మేధావిగా కొలిచే డా. బి.ఆర్ అంబేద్కరే ఫూలేను తన ఉద్యమ గురువుల్లో ఒక గురువుగా భావించారు. అసమానతలు లేని సమాజం కోసం ఫూలే పడ్డ శ్రమ, తపన వెలకట్టలేనిది. వారి ఆశయాల సాధన కోసం, వారు కలలు కన్న వివక్షతలు లేని ఆధునిక సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోరాడదాం.

# రబ్బరు తోట రైతుల ఘోష



ఆహార భద్రత కల్పించడం అంటే అవసరాలకు తగినంత మోతాదులో వాటిని అందుబాటులో ఉంచడం, వాటి ధరలను స్థిరంగా ఉంచడం మాత్రమే కాదు. వాటి డిమాండును కూడా భద్రంగా ఉంచాలి. అంటే ప్రజానీకపు కొనుగోలుశక్తిని తగినంత మోతాదులో ఉండేలా చూసుకోవాలి. మన దేశీయ వ్యవసాయాన్ని దెబ్బతీయడానికి సిద్ధమైపోయిన కేంద్ర ప్రభుత్వ విధానానికి భిన్నంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక వనరుల పరిమితులు ఎన్ని ఉన్నా, రబ్బరు రైతులకు అండగా నిలబడుతోంది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల డిమాండ్లకు అనుగుణంగా వ్యవసాయ రంగ రూపు రేఖల్ని మార్చేయాలని చూస్తోంది. కార్పొరేట్లకు రైతులకు నేరుగా సంబంధం నెలకొల్పితే అప్పుడు స్వదేశీ, విదేశీ కార్పొరేట్ రాబందుల ముందు రైతులు దాసోహం అనక తప్పని పరిస్థితి వస్తుంది. రబ్బరు ధరలు కరోనా కాలంలో పడిపోయాయి. ఆ తర్వాత మళ్ళీ కొంతమేరకు పెరిగినా ప్రస్తుతం మళ్ళీ పడిపోయాయి. కేరళ రాష్ట్రంలో రబ్బరు సాగు ఎక్కువ. దేశంలోని మొత్తం రబ్బరు పంటలో 80 శాతం ఒక్క కేరళలోనే సాగు చేస్తారు. ఆ రైతులంతా ఇప్పుడు దారుణంగా దెబ్బ తిన్నారు. కేంద్ర ప్రభుత్వం రబ్బరు రైతులను ఆదుకోడానికి ఏ మాత్రం తటపటాయింపూ లేకుండా తిరస్కరించింది. ఆ విధంగా తిరస్కరించడానికి మోడీ ప్రభుత్వం చూపిస్తున్న సాకులు ఏ మాత్రమూ సహేతుకంగా లేవు. సిపిఐ(ఎం)కు చెందిన పార్లమెంటు సభ్యులు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయెల్‌ను కలిసి కేంద్ర ప్రభుత్వం రబ్బరు రైతులను ఆదుకోడానికి జోక్యం చేసుకోవాలని, రబ్బరుకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరారు. కాని మంత్రిగారు ఆ డిమాండును పూర్తిగా తోసిపుచ్చారు. వాణిజ్య పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడం కేంద్ర ప్రభుత్వ విధానం కానేకాదన్నారు. దేశంలో విస్తృత ప్రాంతంలో ఎక్కువగా పండించే ప్రధాన పంటలకు, ఎక్కువమంది ప్రజానీకం వినియోగించే పంటలకు, ఎక్కువ కాలం పాటు నిల్వ ఉండే పంటలకు, ముఖ్యంగా ఆహార భద్రతకు అవసరమైన పంటలకు మాత్రమే కనీస మద్దతు ధర ప్రకటించడం ప్రభుత్వ విధానం అని పియూష్ గోయెల్ వివరించారు. వాణిజ్య పంటలు ఈ ప్రమాణాలకు అనుగుణంగా లేనందున వాటికి కనస మద్దతు ధర నిర్ణయించడం కుదరదని ఆయన చెప్పారు. ఇది రోత పుట్టించే వాదన. అసలు కనీస మద్దతు ధర అనేది ఎందుకు ప్రవేశ పెట్టవలసి వచ్చిందో బహుశా మంత్రి గారికి తెలియదనుకుంటాను. ఒకానొక సరుకు ధర ఎక్కువకాలం పాటు స్థిరంగా కొనసాగుతూ వుంటే దానికి కనీస మద్దతు ధర అవసరం ఉండదు. ఒకానొక పంట ధర అస్థిరంగా కిందకు, పైకి మారిపోతూ వుంటే, దాని ధర పడిపోయిన ప్పుడు ఆ పంటను పండించిన ఉత్పత్తిదారులకు (రైతులకు) దుర్భర పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిని నివారించడానికే కనీస మద్దతు ధర నిర్ణయించే విధానం వచ్చింది. అంతే తప్ప ఆ పంట ఎంత ఎక్కువ భూ భాగంలో పండిస్తారన్న ప్రమాణం కాని, ఇంకొక ప్రమాణం కాని కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ప్రాతిపదిక కానేకావు. పంటల ధరల ఎగుడు, దిగుడుల నుండి రైతులను రక్షించడానికి మాత్రమే మద్దతు ధర నిర్ణయించడం అవసరమైంది. వాస్తవానికి ఆహార పంటలకన్నా, వాణిజ్య పంటల ధరలే ఎక్కువగా ఎగుడు దిగుడులకు లోనవుతూ వుంటాయి. దీని వెనుక కారణం ఇది: ఏదైనా పంట పండిన వెంటనే, ఎక్కువ మొత్తంలో మార్కెట్‌లో అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వం గనుక కనీస మద్దతు ధర రూపంలో ఆదుకోకపోతే, ఆసమయంలో దాని ధర పడిపోతూ వుంటుంది. దానిని కొని ఎక్కువ మొత్తంలో నిల్వ చేసుకునే హోల్‌సేల్ వ్యాపారులు ఎంత తక్కువ ధరకు దానిని కొనగలిగితే అంత తక్కువకే కొనడానికి మొగ్గు చూపుతారు. రాబోయే కాలంలో ఆ సరుకు ఏ రేటుకు అమ్ముడు పోగలదో అంత ఖచ్చితంగా చెప్పలేనప్పుడు దానిని ఇప్పుడు వీలైనంత తక్కువ రేటుకే కొనడనికి వాళ్ళు సిద్ధపడతారు. అదే భవిష్యత్తులో ఆ సరుకు ధరలో అంత ఎక్కువ హెచ్చుతగ్గులు ఉండబోవు అని అంచనా ఉన్నప్పుడు ఆ సరుకును ఎక్కువ మొత్తంలో కొని నిల్వ ఉంచుకోడానికి సిద్ధపడతారు. అందువలన ఆ సరుకు ప్రస్తుత ధర పడిపోకుండా నిలదొక్కుకుంటుంది. ఎక్కువ మంది ప్రజానీకం తరచూ వినియోగించే ఆహార ధాన్యాల వంటి సరుకుల ధరలు మరీ అంత హెచ్చుతగ్గులకు గురికావు. ఎందుకంటే ఆహారధాన్యాల ధరలు మరీ ఎక్కువగా పెరిగిపోతే దాని పర్యవసానాలను ఏ సమాజమూ భరించలేదు. అత్యంత దుర్మార్గమైన వలసపాలన కాలంలో మాత్రమే ఆహార ధాన్యాల ధరలు విపరీతమైన ఎగుడుదిగుడులకు గురయ్యాయి. అందుచేత కనీస మద్దతు ధర ఉన్నా, లేకున్నా ఆహార ధాన్యాల ధరల్లో ఎగుడు దిగుడులు కొంతమేరకు పరిమితంగానే ఉంటాయి. కాని వాణిజ్య పంటల విషయంలో అలా కాదు. ఎగుమతుల కోసం పండించే పంటలు, లేదా దేశీయంగా అంత అవశ్యం కాని సరుకుల తయారీకి ముడిసరుకుగా వినియోగించే పంటలు ధరల విషయంలో అంత స్థిరంగా ఉండవు. ఎక్కువ ఎగుడు దిగుడులకు లోనవుతూ వుంటాయి. ఈ వాస్తవం రబ్బరు ధరలను పరిశీలిస్తే బాగా కనిపిస్తుంది. 2014లో ఒక కిలో ముడి రబ్బరు ధర రూ. 245 నుండి రూ. 77 కి పడిపోయింది. అంటే దాదాపు 70 శాతం పడిపోయింది. ఇది రబ్బరు రైతుల పాలిట అశనిపాతంగా పరిణమించింది. ఈ మధ్య కాలంలో చూసినా ఇదే ధోరణి కనిపిస్తోంది. నవంబరు 2021లో కిలో ముడి రబ్బరు రూ. 200 ఉంటే అది ఇప్పుడు రూ. 120కి పడిపోయింది. అంటే దాదాపు 40 శాతం. ఇటువంటి విపరీతమైన పతనం నుంచి రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, కనీస మద్దతు ధర ప్రకటించడం అవసరం. అప్పుడే ధరల హెచ్చు తగ్గులను కొంతమేరకు అదుపు చేయడం సాధ్యపడుతుంది. నయా ఉదారవాద విధానాలను మన దేశంలో అమలు చేయడం మొదలు పెట్టక మునుపు, అంటే ప్రభుత్వ జోక్యం, నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచిన కాలంలో, వాణిజ్య పంటలకు వివిధ బోర్డులు ఉండేవి. అవి ఆ వాణిజ్య పంటలను నిర్ణీత కనీస ధరలకు కొనుగోలు చేసేవి. ధరలు పతనం అయ్యే పరిస్థితులు ఏర్పడితే బలంగా జోక్యం చేసుకునేవి. కాని, నయా ఉదారవాద విధానాలు మొదలయ్యాక, ఈ బోర్డులు ఉనికిలో కొనసాగుతున్నప్పటికీ, వాణిజ్య పంటలను కొనుగోలు చేయడం, వాటిని అమ్మడం వంటి కార్యకలాపాలను నిలిపివేశాయి. అంటే అవి మార్కెట్‌లో జోక్యం చేసుకోవడం మానేశాయి. పియూష్ గోయెల్ ఇంకొక విషయాన్ని కూడా చెప్పారు. ఆహార భద్రత కోసం ఆహార ధాన్యాల ధరలను స్థిరంగా ఉంచ డం అవసరం అని, అటువంటి స్థిరత్వాన్ని వాణిజ్య పంటల విషయంలో కల్పించనవసరం లేదని అభిప్రాయ పడ్డారు. ఇది అర్థం లేని వాదన. ఆహార ధాన్యాలకు కనీస మద్దతు ధర కల్పించడం అవసరం అన్న విషయంలో రెండో అభిప్రాయం లేనే లేదు. కాని అదే విధమైన మద్దతు ధర వాణిజ్య పంటల విషయంలో కూడా అవసరం. అప్పుడే డిమాండ్‌ను పెంచ గలుగుతాం. రబ్బరు పంటకు కనీస మద్దతు ధర లేకపోతే ఆ పంట రేట్లు మార్కెట్‌లో కుప్పకూలి పోతే, అప్పుడు రబ్బరు రైతుల ఆర్థిక స్థితి ఛిన్నాభిన్నమైపోతుంది. అప్పుడు వాళ్ళు తమకు అవసరమైన వస్తువులను మార్కెట్‌లో కొనుగోలు చేయలేరు. ఆహారధాన్యాల ధరలను స్థిరంగా ఉంచినా, రబ్బరు రైతులు వాటిని కొనగలిగే స్థితిలో ఉండరు. ఒకవేళ రబ్బరు ధరలు పడిపోయినప్పుడు కూడా ఆ రైతులు ఆహారధాన్యాలను ఇంతకు ముందులాగే కొనుగోలు చేయడం కొనసాగించగలిగారు అని మాటవరసకి అనుకుందాం. అప్పుడు వాళ్ళు వేరే ఇతర సరుకులను అంతకు ముందు కొనుగోలు చేసిన స్థాయిలో కొనలేరు. అప్పుడు ఆ ఇతర సరుకులను ఉత్పత్తి చేసేవారి కొనుగోలుశక్తి పడిపోతుంది. అప్పుడు వాళ్ళు ఆహారధాన్యాలను అంతకు ముందరి స్థాయిలో కొనుగోలు చేయలేరు. ఆహార భద్రత కల్పించడం అంటే అవసరాలకు తగినంత మోతాదులో వాటిని అందుబాటులో ఉంచడం, వాటి ధరలను స్థిరంగా ఉంచడం మాత్రమే కాదు. వాటి డిమాండును కూడా భద్రంగా ఉంచాలి. అంటే ప్రజానీకపు కొనుగోలు శక్తిని తగినంత మోతాదులో ఉండేలా చూసు కోవాలి. కేవలం తగినంత పరిమాణంలో ఆహారధాన్యాలను పండించేలా చూడడం ఒక్కటే ఆహారభద్రతకు సరిపోతుంది అనుకోవడం పొరపాటు. ఆహారధాన్యాల సరఫరా సక్రమంగా ఉండడంతోబాటు వాటి పంపిణీ సక్రమంగా జరిగేలా డిమాండ్‌ను సైతం సక్రమంగా ఉంచుకోవడం కూడా ఆహార భద్రతలో భాగమే. మరి కేంద్ర ప్రభుత్వంలో కేబినెట్ స్థాయిలో ఉన్న ఒక వ్యక్తి ఇటువంటి అర్థం లేని వాదనలను ఎందుకు చేస్తున్నట్టు? కొద్ది కాలం క్రితం ఇదే ప్రభుత్వం అసలు కనీస మద్దతు ధరల విధానమే అనవసరం అని చెప్తూ దుర్మార్గమైన నల్ల చట్టాలను తెచ్చింది. అప్పుడు ఆహారధాన్యాలకు కూడా కనీస మద్దతు ధర అవసరం లేదు అన్న ప్రభుత్వం ఇప్పుడు వాణిజ్య పంటలకు అవసరం లేదుఅంటున్నది. రైతులు పట్టుదలగా పోరాడడంతో దిగివచ్చి ఆ నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంది. కార్పొరేట్–హిందూత్వ శక్తుల కలయిక మీద ఆధారపడి నడుస్తున్న ఈ ప్రభుత్వం వ్యవసాయంలో ఎలాగైనా కార్పొరేట్ల ప్రవేశానికి తలుపులు తెరవాలన్న ప్రయత్నంలో ఉంది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల డిమాండ్లకు అనుగుణంగా వ్యవసాయ రంగ రూపు రేఖల్ని మార్చేయాలని చూస్తోంది. కార్పొరేట్లకు రైతులకు నేరుగా సంబంధం నెలకొల్పితే అప్పుడు స్వదేశీ, విదేశీ కార్పొరేట్ రాబందుల ముందు రైతులు దాసోహం అనక తప్పని పరిస్థితి వస్తుంది. ఇప్పుడు ఈ ప్రభుత్వం లక్ష్యం ఇదే. పైకి దేశం గురించి , దేశ ప్రయోజనాల గురించి ఎన్ని కబుర్లు చెప్తున్నా, వాస్తవానికి అమలు చేస్తున్నది మాత్రం ఈ నయా ఉదారవాద ఎజెండానే. వ్యవసాయం విషయంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ఏం కోరుతోందో దానినే మోడీ ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకుంటున్నది. వ్యవసాయానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చే విధంగా జోక్యం చేసుకోవడం అంటే ప్రపంచ వాణిజ్య సంస్థ దృష్టిలో అది మార్కెట్‌లో అనుచిత జోక్యం చేసుకోవడం అవుతుంది. అదే రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తే మాత్రం అది అనుచిత జోక్యం అనిపించుకోదు. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు వందల కోట్ల డాలర్లు తమతమ రైతులకు నేరుగా నగదు రూపంలో అందిస్తుంటాయి. అందుకు ప్రపంచ వాణిజ్య సంస్థ ఏ అభ్యంతరమూ చెప్పదు. అదే కనీస మద్దతు ధర కల్పించే రూపంలో జోక్యం చేసుకుంటే మాత్రం అది మార్కెట్ లో ధరలను ప్రభావితం చేస్తుంది అన్న వాదనతో దానిని వ్యతిరేకిస్తుంది. మార్కెట్ పూర్తిగా పోటీ మార్కెట్ గానే ఉండాలని అంటుంది. ఐతే వాస్తవంలో ఆ మార్కెట్ పూర్తిగా అగ్రి–బిజినెస్ కార్పొరేట్ల గుత్తాధిపత్యంలో నడుస్తుంది. కనీస మద్దతు ధర అనగానే, వాళ్ళకి అదొక ఆటంకంగా, అనుచిత జోక్యంగా అనిపిస్తుంది. ఎంత తక్కువ రేటుకు వీలైతే అంత తక్కువకే రైతులను దోచుకోవాలనుకునేవాళ్ళకి కనీస మద్దతు ధర అనే పద్ధతి ఆటంకంగానే అనిపిస్తుందిమరి. అటువంటి శక్తులకి దాసోహం అంటూ మన దేశీయ వ్యవసాయాన్ని దెబ్బతీయడానికి సిద్ధమైపోయిన కేంద్ర ప్రభుత్వ విధానానికి భిన్నంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక వనరుల పరిమితులు ఎన్ని ఉన్నా, రబ్బరు రైతులకు అండగా నిలబడుతోంది. 2014లో రబ్బరు ధరల స్థిరీకరణ నిధిని నెలకొల్పింది. గతేడాది బడ్జెట్‌లో అందుకోసం కేటాయింపులను రూ. 600 కోట్లకు పెంచింది. కిలో రబ్బరుకు కనీస ధర రూ. 170గా నిర్ణయించింది. అంతకన్నా తక్కువ ధరకు రబ్బరును అమ్ముకోవలసి వస్తే ఆ తేడాను రాష్ట్ర ప్రభుత్వం రైతుకు భర్తీ చేస్తోంది.

## చిగురు కల

దబ్బు మనిషికి స్వార్థాన్ని నేర్పినట్లే
భూమికి దాహాన్ని నేర్పుతుంది ఎండ
ఎండిన కాలువలన్నీ దాహంతో
నీటికోసం అలమటిస్తున్నాయి
దొంగ మబ్బులు బెదిరిపోయి
దూరంగా పరుగులు తీస్తూ
తూర్పు దిక్కుని వదిలి పారిపోయి
పడమటి కొండల వెనక్కి దాక్కుంటున్నాయి
గొప్పగా దాహం పెరుగుతూనే ఉంది
నేల పగుళ్ళు తెరుచుకుంటూనే ఉన్నాయి
ప్రకృతి గమనం ఎండకు మందగిస్తుంది
ఆకునైనా పలకరించలేని అసహాయంతో
గాలి కదలటం చాతకాక స్తంభిస్తుంది
ఎండకు భూమి నోరు విచ్చుకుంది
ఒక్కటంటే ఒక్కటీ చినుకు పడిందా
నిస్సారమై పోయిన భూమికి
మళ్ళీ ప్రాణం పోస్తుంది
భూమి రాబోయే నీటిని తాగి తాగి
కడుపు పండించుకుని
మరో ఏడాదికి మళ్ళీ పంటని ఇస్తుంది
మనిషైనా అంతే కదా
నిస్సహాయంగా నిర్జీవంగా మారి
పలకరించే దిక్కులేక ప్రేమరాహిత్యంతో
నెర్రెలు విచ్చిన మనసుపై



ఒక్క ఆత్మీయ బిందువును చిలకరించి
చూడు
తిరిగి పునర్జీవితాన్ని పొంది
స్వప్నాలు చిగుర్లు వేస్తాయి !

– శీలా సుభద్రాదేవి

## యువతకు అంబేద్కరే ఆదర్శప్రాయుడు



చేవెళ్ల ఏప్రిల్ 12, (ప్రజాపాలన): చేవెళ్ల నియోజవర్గంలోని షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ భీంరావ్ అంబేద్కర్ గారి జయంతి సందర్బంగా నూతన విగ్రహాని ఆవిష్కరించి పూలమాలలు వేసి నమస్సుమాంజలి తెలిపారు. ఈ సందర్బంగా భీం భరత్ గారు మాట్లాడుతూ దళిత, పీడిత వర్గాల ఆశజ్యోతి,దళిత బంధావుడు, అంటరాని తనని కులా వివక్షను రూపుమాపిన మహానుభావులు అందరు చదువుకోని జ్ఞానాని నేర్చుకోవాలని ఈ దేశం కులల మీద మతాల మీద కాదు భారతరాజ్యాంగం ద్వారా పరిపాలించబడుతుంది అన్నారు.డాక్టర్ %దీ =% అంబేద్కర్ గారు కుల వివక్ష వలన బడి నుండి వెలివేయా బడిన పట్టువదలని విక్రమార్కుని వలే చితి మంటల వెలుగులో అక్షర జ్ఞానాని నేర్చుకొని భారతదేశం గర్వించదగ్గ రాజ్యాంగని లిఖిచబడ్డారు.ఆయన స్ఫూర్తిని స్మరిస్తూ ప్రతి ఊరిలో ఆయన విగ్రహాని ప్రతిష్టించి ఆయన ఆశయలను కొనసాగించాలి తెలిపారు.

## మేఘశ్రీ హాస్పిటల్స్ లో వైద్యం పొందిన వారికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**మాజీ జడ్పీటిసి బానోత్ కొండ, టిఆర్ఎస్ గ్రామశాఖ సేవలు అభినందనీయం**



బోనకల్, ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బోనకల్ గ్రామానికి చెందిన గుగులోత్ పార్వతి, గుగులోత్ శ్రీనులు గతేడాది కోవిడ్ తో తీవ్ర అనారోగ్యానికి గురై మేఘశ్రీ హాస్పిటల్స్ నందు మెరుగైన వైద్య సేవలు పొందారు. అనంతరం మేఘశ్రీ హాస్పిటల్స్ నందు బిల్లులను పొంది టిఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటిసి బానోత్ కొండ, బోనకల్ టిఆర్ఎస్ గ్రామశాఖ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో మంజూరు అయిన చెక్కులను ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మేఘశ్రీ హాస్పిటల్స్ ప్రముఖ జనరల్ వైద్యులు టి పవనకుమార్ మాట్లాడుతూ.. మేఘశ్రీ హాస్పిటల్స్లో వైద్యం పొందిన వారికి టిఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటిసి బానోత్ కొండ, టిఆర్ఎస్ బోనకల్ గ్రామశాఖ అండగా నిలిచి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసి మంజూరైన చెక్కులనుఅందజేయడం అభినందనీయమన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన లబ్దిదారులు మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై అత్యవసర సమయంలో ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం పొందిన వారికి సిఎంఆర్ఎఫ్ అండగా నిలిచిందన్నారు. సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక చొరవ చూపిన బానోత్ కొండకు, గ్రామశాఖకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయకుని గుడిలో అన్నదానం



మధిర ఏప్రిల్12 ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మెయిన్ రోడ్ లో గల వినాయకుడి గుడి లోమువ్వా ముఖేష్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్ట్ మువ్వా రామకృష్ణ- లక్ష్మీ దంపతులు ప్రారంభించారులి. లివారి బాబు మువ్వా ముఖేష్లియు ఎస్ ఐ లోజన్మదిన సందర్భంగఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అన్న సూక్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోన జగదీష్ దొడ్డ నాగేశ్వరరావు చెలువాది సరోజిని పాల్గొన్నారు

## శీలం పుల్లారెడ్డి కళాశాలలో ప్రారంభమైన వాక్ ఇన్ ఇంటర్వ్యూలు



మధిర ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోశీలం పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం నాడు నుండి హైదరాబాద్ కు చెందిన హెట్రో ల్యాబ్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈ ఇంటర్వ్యూలో గత సంవత్సరం డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు,ఈ సంవత్సరం డిగ్రీ పూర్తి కాబోతున్న విద్యార్థులు హాజరైనట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి,హెట్రో కంపెనీ హెచ్.ఆర్ లు శ్రీనివాస్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 12, ప్రజాపాలన : ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాల భూ నిర్వాసితుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుదవారం రోజు బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో ముంపు బాధితులతో కలిసి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి 14 సంవత్సారాలు గడిచిన భూ నిర్వాసితుల సమస్యలు వారి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే గా ఉన్న దివాకర్ రావు, ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు ఇద్దరు కూడా కమిషన్లు దండుకుని భూ నిర్వాసితులను మోసం చేశారని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైనా ఎమ్మెల్యే దివాకర్ రావు భూ నిర్వాసితుల సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఎల్లంపల్లి భూ నిర్వాసితుల పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల వారికి అండగా ఉండి వారి బకాయిలు చెల్లించే వరకు పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు బి జె పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు వైద్య శిబిరంను వినియోగించుకోవాలి: డాక్టర్ కిషోర్



హైదరాబాద్ ఏప్రిల్ 12 ప్రజాపాలన: జనగాం జిల్లా తరిగొప్పుల మండలం హనుమంతపూర్ గ్రామ పంచాయతీ లో కంటి వెలుగు వైద్య శిబిరంను స్థానిక సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య ఆద్వర్యంలో ప్రారంభించారు. ఈ నెల అంటే ఎప్రిల్ 12 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు అన్ని పని దినాలలో కంటి వెలుగు వైద్య శిబిరం పనిచేస్తుందని స్థానిక వైద్యులు డాక్టర్ కిషోర్ తాల్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని ప్రజలందరు వినియోగించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కిషోర్ తాల్క తెలియజేశారు. కంటి వెలుగు శిబిరం లో కంటి పరీక్షలు నిర్వహించిన పిదప ఉచితంగా కళ్ల అద్దాలు , మందులు ఇస్తారు. దూరపు మరియు దగ్గర చూపు ఉన్న వారికి ప్రిస్క్రిప్షన్ ఆర్డర్ అద్దాలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు టి.గోవర్ధన్ , గ్రామ సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య , జడ్పీటిసి యం.శ్రీనివాస్ మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది తో కలిసి ప్రారంభించారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలందరు వినియోగించుకొని వారి కంటి సమస్యలను నివారించుకోవాలని డాక్టర్ కిషోర్ తాల్క తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు టీం లీడర్ డాక్టర్. ఝాన్సీ ,ఆరోగ్య పర్యవేక్షణాధికారి భాగ్యమ్మ , ఆప్టోమెట్రిస్ట్ కరుణాకర్, డేటా ఆపరేటర్ ముజమ్మిల్, ఎ.ఎన్. యం. సునంథ, లావణ్య, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సర్వీస్ విజయవంతం



బోనకల్ ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో బుధవారం విజయవంతంగా గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ గ్రేస్ సర్వీసు సొసైటీ వారి మెడికల్ క్యాంపు ఆధ్వర్యంలో ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మెడికల్ క్యాంపు ను సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రారంభించారు. ఈ క్యాంపు లో ఎక్స్ రేలు రక్తపరీక్షలు స్త్రీలకు సంబంధించిన ఆరువేల రూపాయలు విలువచేసే పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వచించిన గ్రేస్ సర్వీసు ఫౌండేషన్ గ్రేస్ సర్వీసు సొసైటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది గ్రామ ప్రజలకు మంచి వైద్యం అందించి ఆరోగ్య మీద అవగాహన కల్పించిన డాక్టర్ లను అభినందించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, మాజీ జడ్పిటిసి బానోత కొండ, ఏరేనేస్ట్ పాల్, సంఘ సభ్యులు నరేష్, సురేష్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ సావని, ఏఎన్ఎం, నర్సులు, టెక్నీషియన్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీ పథకం పై అవగాహన



జన్నారం, ఏప్రిల్ 12, ప్రజాపాలన: మండలంలోని లింగయ్యపల్లే గ్రామ పంచాయితీలో రెండవ విడుత గొర్రెల పంపిణీలో బాగంగా యాదవులకు, మండల వైద్యాధికారి శ్రీకాంత్ అవగాహన నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని లింగయ్య పల్లె గ్రామంలో యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని రెండో విడత గొర్రెలు పంపీనీలో అవసరమైన డాక్యుమెంట్స్, అప్లోడింగ్, డీడీ లు కట్టి ఆ పత్రాలను వారి దగ్గర ఉంచుకోవాలన్నారు. యాదవుల సొసైటీ కార్యక్రమాలు వాటి ఉపయోగాల గురించి గుర్తు చేశారు. ప్రస్తుతం ఎండాకాలం లో పశు వుల, గొర్రెల కాపారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి సిబ్బంది, యాదవులు, గొర్రెల కాపరులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సిమోర్చా ఆధ్వర్యంలో డా బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి



ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 12 ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశం తుర్కయంజాల్ మున్సిపాలిటీ రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ లో జిల్లా ఎస్సీమోర్చా అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర నాయకులు రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రబారి శ్రీ పందిళ్ళ ప్రసాద్ గారు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం లాగే జిల్లాలోని అన్ని మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కేంద్రాలలో ఘనంగా జరపాలని ఆయన పిలుపునిచ్చారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని భారతీయ జనతా పార్టీలోకి ఎస్సి నాయకులను కార్యకర్తలను అనేకమంది తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు,కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సిమోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెవ్వ శ్రవణ్ కుమార్, గడ్డం వెంకటేష్ కొండూరు మనోహర్ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్సిమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పల్లేటి జగన్, భీమ్ రాజ్ జిల్లా కార్యదర్శి కుంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో సిరి మెడికల్ అండ్ ఫుట్వేర్ షాపులోవిద్యుత్తు షాక్ తో మృతి



మధిర ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోఈరోజు సిరి మెడికల్ అండ్ ఫుట్వేర్ షాప్ వద్ద జరిగిన విద్యుత్ షాక్ ప్రమాదంలో మృతి చెందిన సునీల్ మృతదేహం ధర్నాకు సి ఐ మురళి హామీతో ఆందోళన విర్మించిన మృతుని బంధువులు.సిరి మెడికల్ షాప్ వద్ద ఈరోజు ఉదయం జరిగిన విద్యుత్ షాక్ ప్రమాదంలో అంబారుపేటకు చెందిన సునీల్ అనే యువకుడు మృతిచెందగా వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఆరోపిస్తూ సిరి మెడికల్ షాప్ ముందు బంధువులు గ్రామ ప్రజలు ఆందోళన నిర్వహించారు ఎట్టకేలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి రంగ ప్రవేశం చేసి ఇరుపక్షాలను సముదాయించి మృతుని కుటుంబానికి సీఐ హామీ ఇవ్వడంతో మృతదేహంతో అక్కడి నుండి బంధువులు వెళ్లిపోయారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి



వేడిపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉప్పల్ డివిజన్లోని దేవేందర్ నగర్లో రూ. 37 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను, కేటీఆర్ నగర్లో చేస్తున్న మంచినీటి పైపు లైన్ పనులను బుధవారం కాలనీ వాసులు మరియు అధికారులతో కలిసి రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ వాసులు అలీం ,సునీత,లత,ఫాతిమా, నారాయణ,సిద్ధు, జంగీర బీ,గణేష్,మరియు కేటీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నరసింహ,టి.త్తిక్క రెడ్డి,సి శ్రీనివాస్,ఎం శ్రీనివాస్,హనుమంత్ రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు అవగాహన



చేవెళ్ల ఏప్రిల్ 12, (ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో లాల్ అనేది ఋతు చక్రం గురించి విద్యార్థినీలకు విద్యా జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రాథమిక ఆలోచనలను మరియు పరిశుభ్రంగా ఉండాలన్నారు. త్రువం అనే అపోహలు పరిమితులతో ముడిపడి ఉంటుంది. బాలికలలో అవగాహన లోపం మరియు పరిశుభ్రత గోపాలను తుడికి లోన్ అవుతుందని అన్నారు. సమాజంలో విద్యార్థులు తమ ఆందోళనలు మరియు సందేహాలను పంచుకోవడానికి స్వేచ్ఛగా భావించలని అవి హెూప్ బృందం తెలియజేశారు.పాఠశాలలో ఉన్న 150o సభ్యులకు శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేసింది మరియు వాటిని ఎలా ఉపయోగించాలో వారికి వివరించారు. సమాజంలో అందరూ స్త్రీలు ఋతు శ్రేయస్సుకు అర్హులు, అని,మరియు సాధ్యమైనంత చిన్న వయస్సు నుండే ఆమె శరీరం గురించి జ్ఞానం మరియు భరోసాని కలిగి ఉండాలని తెలియజేశారు.ఇది కేవలం విద్యార్థుల కోసమే కాదు, పీరియడ్స్ గురించి సమాజంలో ఉన్న కళంకానికి వ్యతిరేకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్య జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారి బృందం పాల్గొన్నారు.

## కంటి వెలుగు వైద్య శిబిరం ప్రారంభిచిన గ్రామ సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య



హైదరాబాద్ ఏప్రిల్ 12 ప్రజాపాలన:12.04.2023 నుండి 24.04.2023 వరకు అన్ని పని దినాలలో కంటి వెలుగు వైద్య శిబిరం ఏర్పాటు చేసారు దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ తాల్క తెలిపారు. ఈ కంటి వెలుగు శిబిరం లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ల అద్దాలు , మందులు, దూరపు మరియు దగ్గర చూపు ఉన్న వారికి ప్రిస్క్రిప్షన్ ఆర్డర్ అద్దాలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి టి. గోవర్ధన్ , గ్రామ సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య , జడ్పీటిసి యం.శ్రీనివాస్ మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది తో కలిసి ప్రారంభించారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలందరు వినియోగించుకొని వారి కంటి సమస్యలను నివారించుకోవాలని డాక్టర్ కిషోర్ తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో క్యాంపు టీం లీడర్ డాక్టర్. ఝాన్సీ ,ఆరోగ్య పర్యవేక్షణాధికారి భాగ్యమ్మ , ఆప్టోమెట్రిస్ట్ కరుణాకర్, డేటా ఆపరేటర్ ముజమ్మిల్, ఎఎన్ యం సునంథ, లావణ్య, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చాలి: రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి ఏప్రిల్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఏర్పాటు చేసే చలివేంద్రాన్ని మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత 20 సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు ఉప్పల్ నియోజకవర్గంలో చేపడుతూ మరి ముఖ్యంగా వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామని, అలాగే ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచితంగా మందుల పంపిణీ, మహిళా సాధికారతే లక్ష్యంగా ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, కంప్యూటర్ డిజైనింగ్ లు, అల్లికలు, ఎంబ్రాయిడరీ వర్కర్లు , మరియు నిరుద్యోగులకు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ కల్పన కల్పించడం, వికలాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని పేద విద్యార్థులకు చేయూతనిస్తూ ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు పై చదువులు చదువుకోవడానికి విదేశాలు వెళ్లే వారికి చేయూతనిస్తూ వారికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, పలకల నరసింహారెడ్డి, వంజరి సంతోష్, భాను గౌడ్, సాయి గౌడ్, సాయిబాబా, నరేష్, గజ్జల రాజు, శ్రావణ్ కుమార్, మల్లేష్ యాదవ్, రాఘవ, నవీన్, ఆకాష్, దాసరి సురేష్ ప్రవీణ్, పవన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి



చేవెళ్ల ఏప్రిల్ 12, (ప్రజాపాలన ): జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తి అయినందున తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరుతూ టీజేపీఎస్ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల ఎంపీపీ ఎం. విజయలక్ష్మి రమణారెడ్డి గారికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. ప్రభుత్వం 2019 ఏప్రిల్ 12న ప్రతి పంచాయతీ కి ఒక కార్యదర్శి ఉండాలనే సత్సంకల్పంతో 9355 పంచాయతీ కార్యదర్శులను నియమించిన విషయం తెలిసిందే. నొటిఫికేషన్ ప్రకారం మూడు (3) సంవత్సరాలకే క్రమబద్ధీకరించాల్సి ఉండగా, జీవో నెం. 26 జారీతో మరో సంవత్సరం ప్రొబేషన్ పెంచారు. కాగా, ఏప్రిల్ 12 తో నాలుగేళ్లు పూర్తి చేసుకున్న కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల పని కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణిస్తూ వారి ని రెగ్యులరైజ్ చేయాలని వివరించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని ఎంపీపీ విజయలక్ష్మిని కార్యదర్శులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తొలగించిన పేర్లను మరోమారు పరిశీలించాలి



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజాపాలన : ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి ధృవీకరించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. పొరపాట్లు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి, రవి కిరణ్ తో కలిసి ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, బూత్ స్థాయి అధికారుల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ బూత్ లో తప్పనిసరిగా గ్రామ కార్యదర్శులను బి ఎల్ ఓ గా నియమించాలని సూచించారు. ఓటరు జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించి ధ్రువీకరించుకోవాలని, అలాగే 100 సంవత్సరాలు దాటిన వారి వివరాలను కూడా పరిశీలించుకొని చనిపోయిన వారిని ఓటర్ జాబితా నుండి తొలగించాలని సూచించారు. డబుల్ ఎంట్రీ ఉన్న వాటిని క్షుణ్ణంగా పరిశీలించుకుని వారి పేర్లు తొలగించాలని అన్నారు. ఓటరు జాబితా నుండి పేరును తొలగించే ముందు క్షుణ్ణంగా పరిశీలించుకొని స్పష్టమైన కారణం తెలుపుతూ తొలగించాలని అన్నారు. ఇట్టి పనులన్నీ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించేందుకు ప్రతివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, అన్ని మండలాల తాసిల్దారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా నుంచి తోలగించిన ఓటర్ల వివరాలను మరో సారి సరిచూసి, పరిశీలించి ధృవీకరించాలి: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్



ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 12 ప్రజాపాలన ప్రతినిధి :హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ జాబితా, పి.ఎస్.ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల ఫోటో సిమిలర్ ఎంట్రీ పరిశీలన చేసి డబుల్ ఎంట్రీ, డుప్లికేట్ లను తోలగించామని , ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలు అధికంగా ఉన్నందున మరోసారి పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారి ఓట్లు, మరణించిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించామని, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం మన వద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, ప్రైవేట్ వ్యక్తులను బూత్ స్థాయి అధికారులుగా నియమించవద్దని, ఎక్కడైనా అలా ఉంటే 7 రోజులలో తొలగించి ప్రభుత్వ సిబ్బందిని నియమించాలని ఆయన సూచించారు. ఓటర్ జాబితాబ్ కు సంబంధించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో సమాధానం అందించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ఓటర్ ఐడి కార్డులలో పుట్టిన రోజు తేదీలు ఒకే విదంగా ఉన్నాయని వాటి వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలని ఆయన పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, వివిధ కారణాల వల్ల ఓటర్ల జాబితా నుండి తొలగించిన పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించి, పోలింగ్ స్టేషన్ వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాజేందర్ నగర్ ఆర్డీఓ చంద్రకళ, షాద్ నగర్ ఆర్డీఓ రాజేశ్వరి, చేవేళ్ల ఆర్డీఓ వేణుగోపాల్, కందుకూర్ ఆర్డీఓ సూరజ్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్లో పబ్లిక్ కమ్యూనిటీ ప్రోగ్రాం



మేడిపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పబ్లిక్ కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ డివిజన్లోని జేఎస్ఎన్ నగర్ కాలనీలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పర్యటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కాలనీలోని వివిధ సమస్యలను తెలుసుకుంటూ స్థానిక కాలనీవాసులు తెలిపే చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ పెద్ద సమస్యలను అధికారులకు ఆదేశిస్తూ కాలనీల యొక్క సమస్యలు పరిష్కార దిశగా అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీరు, సీసీ రోడ్లు, రేడియేషన్, విద్యుత్ సమస్యల వినతులను ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన పాల్ రెడ్డి,ఉప్పల్ డీసీ అరుణకుమారి, ఈఈ నాగేందర్, డిఈ. నాగమణి, సాయికిరణ్, టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట్ రమణ, టిపిఎస్ మౌనిక, శానిటేషన్ ఎస్డబ్ల్యూడి ఈ చందన, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, జలమండలి మేనేజర్ ఆసిఫ్, ఎలక్ట్రిసిటీ ఏఈ రాంరెడ్డి, హార్టికల్చర్ సర్కిల్ మేనేజర్ మేధా ,మున్సిపల్ సిబ్బంది. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీ ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటీన్న)



ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 12 ప్రజాపాలన ప్రతినిధి :రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యులు మోబిన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ ) ఈ సందర్భంగా మైనారిటీ సోదరులతో కలిసి ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంచన్ బాగ్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అబ్దుల్ రహమాన్ షా,మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మాజీ వైస్ చైర్మన్ ఎండీ సుల్తాన్, తెరాస నాయకులు తాళా మహేష్ గౌడ్,నీలం బాలు,ఇందిరాల రమేష్,మాజీ చేర్మెన్ కంబలపెల్లి భరత్ కుమార్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణు గోపాల్ రావ్,మండల్ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, బీఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,భాస్కర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండీ జనీ, భగీరథ,గొరిగే రమేష్, బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు, స్థానిక మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మంచిర్యాల సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.రాంమోహన్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజాపాలన : ప్రధాని మోడీ విదేశీ పర్యటనలకు అదాని వెళ్ళడమేమిటని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిగి మాజీ ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని సాకేత్ నగర్ లో గల మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎఐసిసి అధ్యక్షుడు, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏప్రిల్ 14న మంచిర్యాలలో ఏర్పాటు చేయనున్న సత్యాగ్రహ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. నీరవ్ మోదీ, లలిత్ మోదీ, నరేంద్రమోదీలను ఉద్దేశించి మోదీలంతా దేశాన్ని దోచుకునే దొంగలని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణతో సూరత్ కోర్టు పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం, వెనువెంటనే జైలు శిక్ష విధించబం సమంజసం కాదని అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని నిర్ణీత సమయం ఇవ్వకుండా రద్దు చేయడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. పార్లమెంట్ క్వార్టర్ ఖాళీ చేయమనడం నీతిమాలిన చర్య అని ధ్వజమెత్తారు. బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నామని స్పష్టం చేశారు. జబ్ తక్ సూరజ్ చాంద్ రహేగా తబ్ తక్ రాహుల్ గాంధీ నామ్ రహేగా అనే విధంగా పోరాటం చేద్దామన్నారు. అదాని, నరేంద్ర మోదీ ద్వయం ప్రజలు దాచుకున్న డబ్బులను దోచుకు తింటున్నారని ఆరోపించారు. రైతు వ్యతిరేక చట్టాలు, నోట్ల రద్దు వంటి వాటికి సిఎం కెసిఆర్ మద్దతు తెలిపి, నేడు విమర్శించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. మంచిర్యాలలో జరిగే సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ, కౌన్సిలర్ జైదుపల్లి మురళి, కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్,చాపల శ్రీనివాస్ ముదిరాజ్, ఆసిఫ్, బాలకృష్ణ, విజయ్ కుమార్, నవీన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్లో పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ



మేడిపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపుమేరకు రామంతాపూర్ డివిజన్లో పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వేముల తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలలో బీసీలకు చేకూర్చిన ప్రయోజనాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ద్వారా తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్, 105వ రాజ్యాంగ సవరణ చట్టం, ఓబీసీ ఆదాయ క్రిమి లేయర్ సవరణ, 27 ఓబిసి మంత్రులు, పిఎస్యూలో ఓబీసీలకు రిజర్వేషన్లు, సుపరిపాలన, ఓబీసీ విద్యార్థులకు సైనిక్, నవోదయ మరియు కేంద్రీయ విద్యాలయాల్లో రిజర్వేషన్లు, ఓబీసీ విద్యార్థులకు స్కాలర్షిప్, నీట్ రిజర్వేషన్, ఓబీసీల కోసం వెంచర్ క్యాపిటల్ ఫండ్, సబ్వెన్షన్ స్కీం, ఈపీఎం విశ్వకర్మ కౌశల్ సామాన్ యోజన మొదలగు బీసీలకు ప్రయోజనాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు బండారు వెంకట్రావు,మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ, జిల్లా కో కన్వీనర్ తాళ్ల బాలకృష్ణ గౌడ్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి వులు గొండ నారాయణ దాస్, వీణ, వాక నరసింహారావు, డివిజన్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కల్మకళ్ళ లింగం, పరి శ్రీనివాస్, పలుగుల అంజయ్య పటేల్, అల్లాడి నిరంజన్ గౌడ్, తమ్మలి రవి, వెంకన్న, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడు ప్రమాదంలో మరణించిన మృతులకు ఎర్రుపాలెం టిఆర్ఎస్ పార్టీ ఘన నివాళులు




ఎర్రుపాలెం ఏప్రిల్ 12 బుధవారం (ప్రజాపాలన ప్రతినిధి) ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమల పాడు లో జరిగిన విషాద ఘటనలో ఎర్రుపాలెం మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వంబి. సాంబ శివరావు ,మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావ రామకృష్ణ ,కార్యదర్శి యన్నంశ్రీనివాసరెడ్డి ,మరణించిన మృతులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి ,మరణించిన వారికి అన్ని రకాలుగా ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిని కోరుకుంటున్నాం. టిఆర్ఎస్ పార్టీ వారికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని తెలియజేస్తున్నాం.

## ఆనారోగ్యంతో మృతి చెందిన శంకరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్



ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 12 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం పెత్తుల్ల గ్రామంలో దార శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బీద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ కుటుంబానికి 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఆపద ఉన్న కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని ముందు ముందు ఇంకా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీగా అనేక కుటుంబాలను ఆదుకున్నామని ముందు ముందు పేదలకు ఏ ఆపద వచ్చిన కాంగ్రెస్ పార్టీగా మేము ముందు ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోడూరు పాండు యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాచేపల్లి సాయి, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పంబలి జంగయ్య దార నరసింంహ, బోద తేజ, పంబలి పాండు కోరి నరసింంహ, పంబలి ప్రవీణ్, ఆధార్ల ధోని దార శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్



**బిఎస్. రాములు**
**బీసీ కమిషన్ మాజీ చైర్మన్**

అందువలన ప్రాథమిక హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించే చాలా తీర్పులలో ఈ మూడు ఆర్టికల్స్ ప్రస్తావన ఉంటుంది. 15(4), 16(4) ఆర్టికల్స్, 31బి, 32, 46 ఆర్టికల్, 9వ షెడ్యూల్‌లో చేర్చబడిన రిజర్వేషన్స్ ఆర్టికల్స్ అన్నీ నిజానికి ఆర్టికల్ 3, ఆర్టికల్ 4లో భాగంగా చేర్చబడాల్సినవి.

**ఆర్టికల్ 2 మరియు 3లో రాష్ట్రాల ఏర్పాటు, సరిహద్దుల మార్పులు మొదలైనవి ఉన్నాయి. దేశమంటే, రాష్ట్రమంటే సరిహద్దులు అని ఈ ఆర్టికల్స్ ద్వారా అర్థం వస్తుంది. దేశమంటే మట్టికాదు, దేశమంటే మనుషులు. అందువల్ల ఆయా సామాజిక వర్గాలకు దేశ సరిహద్దుల వలె, రాష్ట్ర సరిహద్దులవలె, రాష్ట్ర సరిహద్దుల మార్పులు, చేర్పులవలె వీటి గురించి చేసే శాసనాలు, చట్టాలు రాజ్యాంగ సవరణలుగా భావించకూడదు. అవి రాజ్యాంగంలో భాగంగా భావించాలి. అప్పుడే దేశమంటే ప్రజలు అని పూర్తి అర్థం వస్తుంది.**

అందువల్ల ఆయా సామాజిక వర్గాల పొందికలో, అసమానతలు, వివక్ష, అస్పృశ్యత మొదలైనవి తొలగించి అందరికి స్వేచ్ఛా, సమానత్వం, ఆత్మగౌరవం, అందరికి పని చేసే హక్కుతో సహా అన్ని రంగాల్లో ఎదిగే హక్కులు, చేపట్టాల్సిన ఆయా సామాజిక వర్గాలకు, వృత్తులకు, నైపుణ్యాలకు, దేశ, రాష్ట్ర సరిహద్దులవలె సరిహద్దులను, రక్షణలను కల్పించినట్లు అవుతుంది.

అప్పుడు 15(4), 16(4), 31బి, 32, 46వ ఆర్టికల్స్, 9వ షెడ్యూల్‌లో చేర్చిన రిజర్వేషన్ మొదలైన అంశాలు రాజ్యాంగ సవరణలుగా పరిగణించబడవు. రాజ్యాంగంలో భాగమవుతాయి. అందుకు విశేషమైన అధ్యయనం, శాంతియుతంగా చర్చించే బీసీ, ఎస్సీ, ఎస్టీల మేధావులు, రాజ్యాంగ నిపుణులు, ఎదిగిరావాలి.

రాజ్యాంగంలోని 14, 15, 16, 17, 18, 19, 21, 32, 46, 340 ఆర్టికల్స్ చట్ట సమానత్వానికి, సమానత్వం సాధించడానికి సంబంధించినవి. చట్ట సమానత్వాన్ని రూల్ ఆఫ్ లా అంటారు. అంటే చట్టంముందు ఎవరూ అధికులు కారు. చట్టపరమైన అంశాలు అందరికీ సమానంగా ఉంటాయి. అయితే ఆర్థికంగాను, సామాజికంగా, భౌగోళికంగా, విద్యాపరంగా, దేహదారుఢ్య పరంగా, రాజకీయంగా అసమానతలున్న చారిత్రక పరిణామాల నుండి అనేక రాజ్యాలు, ప్రాంతాలు కలిసి విభిన్న పరిపాలనా వ్యవస్థలో ఉన్న దశ నుండి ఒకే ఒక రీతిలో ఉండే సామాజిక వ్యవస్థకు, భారత రాజ్యాంగ వ్యవస్థకు అనుసంధానం చేసి అందులో భాగం చేయబడ్డాయి. వికలాంగులు గుడ్డివాళ్ళు, పహిల్వాన్లు, బలవంతులు, స్త్రీలు, పురుషులు అందరూ కలిసి ఒకే గోదాలో కలిసి జీవించడం, పోట్లాడుకోవడం, గెలుచుకోవడం అనే పద్ధతి సరియైంది కాదు.

రాజ్యాంగంలో బలహీనులకు, వెనుకబడిన వర్గాలకు, షెడ్యూల్ కులాలకు, షెడ్యూల్ తెగలకు, మైనారిటీలకు, భాషా మైనారిటీలకు, బాలలకు, మహిళలలకు, ప్రత్యేక అవకాశాలు, రక్షణలు కల్పించబడ్డాయి. వీటిని బలవంతులు ప్రతిభ పేరిట, మెరిట్ పేరిట వ్యతిరేకిస్తూ ఇవి స్వేచ్ఛా సమానత్వానికి, సమాన అవకాశాలకు భిన్నమైనవని వాదిస్తూ న్యాయస్థానాల్లో విజయాలు సాధిస్తున్నారు. న్యాయస్థానాల్లో ఆయా సామాజిక వర్గాల ప్రతినిధులు కాకుండా, కొన్ని సామాజిక వర్గాల వారే ఉండడం వల్ల వారి దృష్టి కోణం కూడా వారికి అనుకూలంగా కొనసాగుతూ వచ్చింది.

సామాజిక న్యాయం అనేది బలవంతుల నుండి బలహీనులకు రక్షణ కల్పించడం కోసం. ఎదిగించడం కోసం, సమాన అవకాశాలు అందించడం కోసం. బుద్ధునికి పూర్వం నుండి గణతెగల, జనపదాల రాజ్యాల నుండి కూడా సామాజిక న్యాయం అనేది బలవంతులనుండి బలహీనులను, అశక్తులను, పిల్లలను, మహిళలను కాపాడి రక్షించడానికి వారికి అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు. రాజును తండ్రి అని పిలవడం జరిగింది. అంటే రాజు ప్రజలకు తండ్రిగా అన్ని సమకూర్చి అందర్ని ఎదిగించే కృషి చేయాలని దాని భావన. అది ఒక గొప్ప ఆదర్శం. ఈ ఆదర్శం ఆచరించేవారు ఆచరించారు. ఆచరించనివాళ్ళు మనుస్మృతిని, నారద స్మృతిని, వర్ణాధిక్య వ్యవస్థను, కుల వ్యవస్థ అంతరాలను తదనుగుణంగా శిక్షల్లో, అవకాశాల్లో వివక్షను, అంతరాలను కొనసాగించారు. వర్ణ, కుల వ్యవస్థలు నిరంతర వివక్షకు, అసమానతలకు గురి చేస్తూ వచ్చాయి.

బౌద్ధం అందరికి సమానత్వాన్ని ప్రబోధించింది. సమ్రాట్ అశోకుడు ప్రపంచంలో మొట్టమొదటిసారిగా భారత ఉపఖండంలో గొప్ప సామ్రాజ్యాన్ని నిర్మించడానికి బౌద్ధంలోని సమానత్వం, సమాన అవకాశాలు అనేవే ప్రాతిపదికగా పని చేశాయి.

మెరిట్ పేరిట, ప్రతిభ పేరిట అవకాశాలు ఇవ్వాలని కోరడం అనే కొత్త రూపంలో ఉన్నదేమిటి? బలవంతులు, శక్తివంతులు అన్ని అవకాశాలు తమకే ఉండాలని కోరడమే తప్ప వేరుకాదు.

**(తరువాయిభాగం రేపటి సంచికలో..)**

## బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి పదవికి రాజీనామా



బోనకల్, ఏప్రిల్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన పర్సగాని గోపి బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి నీ పార్టీ నుండి సస్పెండ్ చేయడం చాలా బాధాకరం ఉరిశిక్ష పడే ఖైదీ కూడా ఒక అవకాశం ఉంటుంది కానీ మీకు నియంత పాలనకు ఇది ఒక నిదర్శనం ఇక ఎన్నో రోజుల మీ ఆగడాలు సాగవని మీకు మీ నియంత పాలనకు చమర గీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరిస్తూ అమరుల త్యాగాల మీద ఏర్పడ్డ తెలంగాణ ఆశయాల కోసం కృషి చేస్తూ ఈ కుటుంబాలను నియంత పాలన గద్ద దింపే వరకు పోరాడతామని హెచ్చరిస్తూ మీకు మీ పార్టీ సభ్యత్వం కు గ్రామ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్టులు ఆయన అన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



జన్నారం, ఏప్రిల్ 12, ప్రజాపాలన: ఈనెల 14న అంబేద్కర్ జయంతి రోజున మంచిర్యాల జిల్లా నస్పూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతున్నారని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోర్లకుంద ప్రభుదాస్ ఆ సభను విజయవంతం చేయాలన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ మీట్ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేసిన కుట్రను ప్రజలకు తెలియజేయడానికే ఈ సభ ఏర్పాటు చేస్తున్నమన్నారు. విద్యార్థులు, యువకులు, కార్మికులు ఆత్మబలిదానాల వల్ల సాధించుకున్న తెలంగాణలో నేడు వివిధ రంగాలను ప్రైవేటుపరం చేశారన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగులు లేకుండా చేస్తున్నారన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలు అంగట్లో పెట్టి అమ్ముకున్నారని ఆరోపించారు. సింగరేణి కంపెనీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ లో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లి విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫసివుల్లా, మంచిర్యాల జిల్లా సీనియర్ నాయకులు ముత్యం రాజన్న, పట్టణ అధ్యక్షులు ధూమల రమేష్ , రేండ్లగూడ ఎంపీటీసీ కరుణాకర్, వార్డు మెంబర్ గంగన్న యాదవ్, మండల ప్రచార కార్యదర్శి ఎం డి అజహర్, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్యా, రేండ్ల గూడ గ్రామ అధ్యక్షుడు అల్లం పెద్దయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇమ్రాన్,ప్రవీణ్, ప్రశాంత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సోహెల్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనకు పూర్తి ఏర్పాట్లు



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజాపాలన : ఈనెల 13న ( గురువారం ) రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటన సందర్భంగా ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతగిరిగుట్ట లోని టిబి ఆస్పత్రిలో తాత్కాలికంగా చేపట్టిన వైద్య కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా పరిపాలన విభాగము, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ విభాగము, లెక్చర్ హాల్స్, కామన్ బ్లాక్ నిర్మాణపు పనులను కలెక్టర్ పరిశీలించి అట్టి వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. శంకుస్థాపనలు చేయనున్న 50 పడకల ఆయుష్ ఆసుపత్రి, సెంట్రల్ మెడికల్ స్టోర్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రెండంతస్తులలో చేపట్టిన నిర్మాణ పనులను కూడా వైద్య శాఖ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. మంత్రి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమని, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస రావు, డి ఇ లక్ష్మీనారాయణ, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డా. రామచంద్రయ్య, జిల్లా వైద్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్, డి సి హెచ్ ఎస్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పంబి చావా




ఎర్రుపాలెం ఏప్రిల్ 12 బుధవారం మండల కేంద్రంలోని జమలాపురం గ్రామంలో గద్దల జమలయ్య ప్రభావతి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పంబి. సాంబశివరావు, మరియు మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావ రామకృష్ణ ,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ వివాహ వేడుకల్లో ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ మూలపూరి శ్రీనివాసరావు , టిఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, తోటపల్లి బాలరాజు ,జోల సురేషు , ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సనగారి కొండల్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 12 ఏప్రిల్ ప్రజాపాలన : మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన పొట్టి లక్మయ్య గురువారం రాత్రి మృతి చెందాడు.. అట్టి విషయం తెలుసుకుని ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి లక్మయ్య అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా శుక్రవారం సర్పంచ్ సురేందర్రెడ్డి, సొసైటీ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, మల్లేశం పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని కమిషనర్ కి వినపత్రం



ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 12 ప్రజాపాలన ప్రతినిధి: ఇంజాపూర్ లో అంబేద్కర్ జయంతి తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధికారికంగా నిర్వహించాలని చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి కి కమిషనర్ సాబిర్ అలీ కి అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మల్లెల ఉపేందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, వారు కూడా అధికారికంగా నిర్వహిస్తామని తెలియజేశారు, వారికి ఉత్సవ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కొండ్రు పురుషోత్తం, మల్లెల బాలకిషన్, మల్లెల రఘు, మల్లెల రామకృష్ణ, కందికంటి అశోక్, దేవరకొండ అరుణ్, మల్లెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలి: మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



మధిర రూరల్ ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డు నందు"కంటి వెలుగు" కార్యక్రమమును మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మునిసిపల్ కమీషనర్ రమాదేవి 22వార్డ్ కౌన్సిలర్ కట్ట గాంధీ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి దగ్గర ఉంటూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధిలో దూసుకెళ్తూ పలువురికి అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం ని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పృధ్వీ హెల్త్ సూపర్వైజర్, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బలిగండ్లపాటి వెంకట రామ మూర్తి అమ్మ శారద మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన స్విమ్మర్స్ అసోసియేషన్



మధిర రూరల్ ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు సిమ్మర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు ఆరోగ్య పర్యవేక్షకులు బనిగండ్లపాటి వెంకట రామ మూర్తి వారి తల్లి బనగండ్లపాటి శారద రాత్రి పరమపదించినారు.. ఈరోజు ఉదయం పార్థివ దేహాన్ని సందర్శించిన మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారుపరామర్శించిన వారిలో మధిర రామాలయం చైర్మన్ పల్ల పొ తు ప్రసాదరావు స్విమ్మర్స్ ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ ఆదూరి అబ్రహం మాచర్ల శ్రీనివాసరావు ఎల్ అప్పారావు ఊటుకూరి భాస్కరరావు బజాజ్ సాంబిరెడ్డి మైనేడి పూర్ణచంద్రరావు వట్టె సైదులు సేలం శ్రీనివాసరెడ్డి ఎల్ వి రెడ్డి బొడ్డు పల్లి రామకృష్ణ తూములూరి రాజా శాఖమూడి బ్రహ్మయ్య పున్నారావు కస్తాల సతీష్ నవీన్ రవీంద్ర రెడ్డి మందపల్లి రాంబాబు అంకమ రావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్



మధిర ఏప్రిల్ 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మానవత్వంవం చాటుకున్న టౌన్ ఎన్ఐసతీష్ కుమార్మంటల్లో చిక్కుకున్న వృద్ధురాలను చాకచక్యంగా కాపాడిన టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్. జిలుగుమాడు వద్ద ఎన్టీఆర్ విగ్రహం పక్కన గుడిసెకు నిప్పంటుకున్న వైనంఅదే గుడిసెలో 80 ఏళ్ల ముసలమ్మ (వజ్రమ్మ) మంటలో చిక్కుకున్న పరిస్థితి. మున్సిపాలిటీలోఒకటో వార్డు జిలుగుమాడు వద్ద జూనియర్ కాలేజ్ ఎదురుగా ఒక చిన్న పూరి గుడిసెలో 80 ఏళ్ల వజ్రమ్మనే ముసలమ్మ చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. గుడిసె వెనకాల రెండు ప్రక్కల మంటలు చెల్లరేకడంతో అటుగా వెళుతున్న టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ గమనించి వెంటనే జీప్ దిగి గుడిసెలోకి వెళ్లి పరిశీలించగా వృద్ధురాలు వజ్రమ్మ మంటల్లో చిక్కుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తూ కనిపించింది వెంటనే ఎస్ఐ సతీష్ ఆ వృద్ధురాలను ఎత్తుకొని బయటికి తీసుకువచ్చి వెంటనే ఫైర్ ఇంజన్ ఫోన్ చేసి మంటలు ఆర్పించి ఆ వృద్ధురాలను మంటల్లో నుండి కాపాడటం జరిగింది. అదే సమయంలో అటుగా ఎస్సై వెళ్లకుండా ఉంటే దాదాపుగా ఆ ముసలమ్మ సజీవ దహనం అయి ఉండేదని అక్కడ ఉన్న స్థానికులు చెబుతూ టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## రాధమ్మకు నివాళులర్పించిన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల..



తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ దొబ్బల సత్యనారాయణ మాతృమూర్తి రాధమ్మ ఇటీవల మృతిచెందారు. బుధవారం ఆ గ్రామంలో ఆమె దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు దంపతులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో వారి వెంట నాయకులు దొబ్బల రంగారావు, కొండపల్లి చంద్రశేఖర్, కళ్యాణపు మధు, తదితరులు ఉన్నారు.



## యూఎస్ లో కొనసాగుతున్న "దసరా" మేనియా.!




నాచురల్ స్టార్ నాని హీరోగా టాలెంటెడ్ హీరోయిన్ కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన సాలిడ్ హిట్ సినిమా "దసరా" కోసం అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు ప్రమోషన్స్ నడుమ వచ్చిన ఈ సాలిడ్ ప్రాజెక్ట్ నాని కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా అయితే నిలిచింది. అంతే కాకుండా యూఎస్ లో కూడా ఈ సినిమా మాసివ్ రన్ ని కొనసాగిస్తోంది.లేటెస్ట్ 2 మిలియన్ డాలర్ గ్రాస్ క్లబ్ లోకి జాయిన్ అయ్యింది. ఇక ఈ సినిమా అయితే లేటెస్ట్ గా 2.015 మిలియన్ డాలర్స్ దాటి కౌంట్ కొనసాగుతుంది. మొత్తానికి అయితే యూఎస్ లో దసరా మేనియా సూపర్ స్ట్రాంగ్ గా కొనసాగుతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అయితే సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా ఎస్ ఎల్ వి సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## ప్రభాస్ 'సలార్' టీజర్ పై లేటెస్ట్ బజ్




పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా హొంబలె ఫిలిమ్స్ బ్యానర్ పై విజయ్ కిరాగందూర్ నిర్మాతగా భారీ స్థాయిలో తెరకెక్కుతున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియన్ మూవీ సలార్. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ భారీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోంది. కెజిఎఫ్ 2 తరువాత ప్రశాంత్ నీల్ తీస్తున్న ఈ మూవీకి రవి బస్రూర్ మ్యూజిక్ అందిస్తున్నారు. జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ఈశ్వరి రావు, భువన గౌడ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ పై ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలు భాషల ఆడియన్స్ లో భారీ స్థాయి అంచనాలు ఉన్నాయి.విషయం ఏమిటంటే, సలార్ టీజర్ కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఎప్పటి నుండో ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తుండగా లేటెస్ట్ టాలీవుడ్ బజ్ ప్రకారం ఈ మూవీ ఫస్ట్ లుక్ టీజర్ ని పక్కాగా జూన్ లో రిలీజ్ చేసేందుకు యూనిట్ సన్నాహాలు చేస్తోందట. మరోవైపు ప్రభాస్ మైథలాజికల్ మూవీ ఆదిపురుష్ జూన్ 16న రిలీజ్ కానుండగా దాని అనంతరం సలార్ టీజర్ రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందట. మరి అదే కనుక జరిగితే ప్రభాస్ ఫ్యాన్స్ కి జూన్ నెలలో రెండు పండుగలు ఖాయం అని తెలుస్తోంది. అయితే దీనిపై సలార్ టీమ్ నుండి అఫీషియల్ గా ప్రకటన మాత్రం రావాల్సి ఉంది. కాగా సలార్ మూవీ సెప్టెంబర్ 28న వరల్డ్ వైడ్ భారీ స్థాయిలో రిలీజ్ కానుంది.


### ఉస్తాద్ తారాస్థాయి అంచనాలు..

## ఏమాత్రం తేడా వచ్చినా..?



గబ్బర్ సింగ్ తర్వాత చాలా గ్యాప్ ఇచ్చి హరీష్ పవర్ స్టార్ కాంబో రిపీట్ అవుతుంది. పవన్ కళ్యాణ్ తో సినిమా కోసం హరీష్ ఏకంగా నాలుగేళ్ళ వెయిట్ చేశాడు. స్వతహాగా పవన్ ఫ్యాన్ కాబట్టి అలా చేశాడా లేక వేరేది సెట్ అవక అలా చేయాల్సి వచ్చిందా అన్నది పక్కన పెడితే హరీష్ డైరెక్షన్ లో పవన్ కళ్యాణ్ చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా సెట్స్ మీదకు వెళ్లింది. ఈ సినిమా విషయంలో హరీష్ శంకర్ సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. సినిమా షూటింగ్ లోకి పవన్ ఎంట్రీ ఇచ్చిన రోజే ఒక బ్యాక్ పోస్టర్ తో ఫ్యాన్స్ కు సూపర్ ట్రీట్ ఇచ్చాడు హరీష్ శంకర్. హరీష్ శంకర్ పవన్ కాంబో ఎలా ఉంటుందో గబ్బర్ సింగ్ సినిమా చూస్తే అర్థమవుతుంది. పవర్ స్టార్ క్రేజ్ ని పూర్తి స్థాయిలో వాడుకున్నాది హరీష్ శంకరే అనేలా ఆ సినిమా తీశాడు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ అంతకుమించి ఉంటుందని అంటున్నాడు హరీష్ శంకర్. అలా చెప్పడం వల్ల సినిమా పై అంచనాలు తారాస్థాయిలో ఉంటాయి. అలా అంచనాలతో వచ్చి సినిమా ఏమాత్రం నచ్చకపోయినా రిజల్ట్ తేడా కొట్టేస్తుంది.పవన్ తన సినిమాల వేగాన్ని పెంచారు. హరి హర వీరమల్లుతో పాటుగా హరీష్ శంకర్ సినిమా కొత్తగా ఒప్పుకున్న మరో రెండు సినిమాలు ఈ సినిమాలన్నీ కూడా ఈ ఇయర్ ఎండింగ్ కల్లా పూర్తి చేయాలని ఫిక్స్ అయ్యారు. ఆల్రెడీ వినోదయ సీతం సినిమా షూటింగ్ పవన్ పోర్షన్ చక చకా లాగించేశారు. అయితే ఇలా స్పీడ్ గా సినిమాలు చేయాలని హడావిడిగా చుట్టేస్తే అసలుకే మోసం వస్తుందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. హరీష్ శంకర్ సినిమా ఇన్నాళ్లు వెయిట్ చేశాడు కాబట్టి అతను కాంప్రమైజ్ అయ్యే డైరెక్టర్ కాదు కాబట్టి ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రం నెక్స్ట్ లెవల్ లో ఉంటుందని చెప్పొచ్చు. ఈ సినిమాలో శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా ఈ నెలలో పవన్ తో సాధ్యమైనంత షూటింగ్ పూర్తి చేయాలని చూస్తున్నారు.

## అల్లు అయాన్ విషయంలో బన్నీ ప్లాన్ అదేనా..?




అల్లు ఫ్యామిలీ నుంచి రామలింగయ్య గారు గొప్ప నటుడిగా ప్రేక్షకుల మనసులు గెలిచారు. ఆయన కామెడీ టైమింగ్.. ఆయన నటన అందరిని మెప్పించింది. అయితే ఆయన వారసుడు అల్లు అరవింద్ మాత్రం నిర్మాతగా క్రేజ్ తెచ్చుకున్నారు. గీతా ఆర్ట్స్ బ్రాండ్ రేంజ్ ఏంటో అందరికీ తెలిసిందే. ఇక ఆ తర్వాత అల్లు అర్జున్ హీరోగా ఎంట్రీ ఇచ్చి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఐకాన్ స్టార్ గా సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు. అల్లు శిరీష్ కూడా హీరోగా చేస్తున్నా పెద్దగా వర్క్ అవుట్ అవ్వట్లేదు.అల్లు ఫ్యామిలీ నుంచి రేపటి తరం నటులను ఇప్పుడే సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే అల్లు అర్హ నటించడం మొదలు పెట్టింది. సమంత లీడ్ రోల్ లో గుణశేఖర్ డైరెక్షన్ లో వస్తున్న శాకుంతలం సినిమాలో అల్లు అర్హ నటించింది. సినిమాలో ఆమె పాత్రకు అర్హ అదరగొట్టేసిందని టాక్.అయితే అల్లు అర్హని ఇంట్రడ్యూస్ చేసిన అల్లు అర్జున్ తనయుడు నట వారసుడు అల్లు అయాన్ విషయంలో మాత్రం టైం తీసుకుంటున్నాడట. అల్లు అర్హని చైల్డ్ ఆర్టిస్ట్ గా పరిచయం చేసిన అల్లు అర్జున్ కొడుకు అయాన్ విషయంలో మెగా ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది.అయాన్ ని చైల్డ్ ఆర్టిస్ట్ గా కాకుండా డైరెక్ట్ గా హీరోగానే పరిచయం చేయాలని అల్లు అర్జున్ ప్లాన్ అని తెలుస్తుంది. అందుకే అతన్ని సినిమాలకు దూరం చేస్తున్నారట. డైరెక్ట్ గా హీరోగా పరిచయం చేస్తే ఆ రేంజ్ వేరేలా ఉంటుందని చెప్పొచ్చు.అయితే ఈలోగా సినిమా హీరో కి కావాల్సిన అన్ని ట్రైనింగ్ లను ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అయాన్ ప్రస్తుతం చిన్నవాడే కాబట్టి అతను పెద్దయ్యాక హీరోగా తప్పకుండా ఎంట్రీ ఇప్పించాలనేది అల్లు అర్జున్ ప్లాన్. అందుకే అతన్ని ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంచుతున్నారట. అల్లు అర్జున్ సినిమాల విషయానికి వస్తే పుష్ప 2 పోస్టర్ తోనే సెన్సేషన్స్ క్రియేట్ చేశారు. ఇక 3 నిమిషాల వీడియో అదుర్స్ అనిపించింది. సినిమా తప్పకుండా నెక్స్ట్ లెవల్ లో ఉండబోతుంది అని మాత్రం అర్థమవుతుంది.

## సూర్య మరో బాహుబలి తీయగలడా..?





కోలీవుడ్ లో విలక్షణ నటుడిగా గొప్ప పేరు తెచ్చుకున్న సూర్య కమర్షియల్ సినిమాలతో పాటుగా సోషల్ మెసేజ్ ఉన్న సినిమాలను చేస్తూ వస్తున్నాడు. ఆయన నిర్మాతగా కూడా అభిరుచి గల సినిమాలను చేస్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే సూర్య తన నెక్స్ట్ సినిమాను భారీ రేంజ్ లో తెరకెక్కిస్తున్నారు. సూర్య 42వ సినిమా శివ డైరెక్షన్ లో వస్తుంది. ఈ సినిమాను పీరియాడికల్ స్టోరీ గా రాజుల కాలం నాటి కథతో తెస్తున్నారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ టీజర్ ఎనౌన్స్ మెంట్ తో వచ్చిన పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచింది.సౌత్ సినిమాలనే కాదు ఇండియన్ సినిమాలకు భారీ బడ్జెట్ పెడితే అంతకంత రాబట్టొచ్చు అని ప్రూవ్ చేసిన సినిమా బాహుబలి. రాజమౌళి బాహుబలి చేసిన తర్వాత అలాంటి ప్రయోగాలు చేసే ఉత్సాహం అందరికీ వచ్చింది.మణిరత్నం పొన్నియిన్ సెల్వన్ తీయడానికి కారణం కూడా రాజమౌళి బాహుబలి అని ఆయన ఓపెన్ గానే చెప్పారు. ఇక ఇప్పుడు శివ దర్శకత్వంలో సూర్య కూడా అలాంటి గొప్ప ప్రయత్నాన్ని చేస్తున్నారని తెలుస్తుంది. పోస్టర్ తో వావ్ అనిపించిన సూర్య తమిళ్ బాహుబలిగా ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నారట.అయితే బాహుబలి లాంటి క్రేజ్ తెచ్చుకోవడం అలా ఆడియన్స్ ని ఎంగేజ్ అయ్యేలా చేయడం అన్నది చాలా కష్టమైన పని. బాహుబలి చూసి ఎన్నాళ్ల నుంచో అనుకుంటున్న పొన్నియిన్ సెల్వన్ తీసిన మణిరత్నం కూడా ఆ సినిమాతో 100కి 100 శాతం సక్సెస్ అవలేకపోయారు. పి.ఎస్ పార్ట్ 1 అయితే కేవలం తమిళ్ వెర్షన్ హిట్ అయ్యింది కానీ తెలుగుతో పాటుగా హిందీ ఇతర భాషల్లో పెద్ద ఇంప్యాక్ట్ తీసుకు రాలేదు. మరి అలాంటి తమిళ పరిశ్రమ నుంచి వస్తున్న మరో భారీ సినిమా అది కూడా రాజుల కాలం నాటి కథగా సూర్య 42వ సినిమా వస్తుంది. ఈ సినిమా విషయంలో ప్రతి విషయాన్ని చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారట. సినిమా టైటిల్ దగ్గర నుంచి సినిమాపై బజ్ క్రియేట్ చేయాలని ఫిక్స్ అయ్యారు. దిశా పటాని హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను స్టూడియో గ్రీన్ యువి క్రియేషన్స్ కలిసి నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో రాబోతున్న ఈ సినిమాపై సూర్య చాలా నమ్మకంగా ఉన్నారు.

## అఖిల్ "ఏజెంట్" పై లేటెస్ట్ అప్డేట్.!




ప్రస్తుతం మన టాలీవుడ్ నుంచి వస్తున్న మిడ్ రేంజ్ చిత్రాల్లో పాన్ ఇండియా లెవెల్లో సాలిడ్ హైప్ తో వస్తున్న మరో అవైటెడ్ సినిమా "ఏజెంట్". యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ స్పై థ్రిల్లర్ ని దర్శకుడు సురేందర్ రెడ్డి అయితే తెరకెక్కిస్తున్నారు. మరి భారీ హైప్ ఉన్న ఈ సినిమా ఆల్రెడీ ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసుకొని అదిరే హైప్ ని సెట్ చేసుకుంటుంది. ఇక మరో పక్క మిగిలి ఉన్న కొద్ది పాటి షూటింగ్ కూడా కంప్లీట్ చేసుకుంటుంది. లేటెస్ట్ గా అయితే ఈరోజు సినిమాలో మేకర్స్ స్పెషల్ సాంగ్ ని షూట్ స్టార్ట్ చేయనున్నారట. మరి ఈ సాంగ్ కోసం గాను రీసెంట్ బాస్ పార్టీ సాంగ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా సెట్స్ లోకి కూడా వచ్చినట్టు తెలుస్తుంది. ఇక ఈ సినిమాకి అయితే హిప్ హాప్ తమీజా సంగీతం అందిస్తుండగా అనిల్ సుంకర భారీ బడ్జెట్ తో హాలీవుడ్ లెవెల్ హంగులతో ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు. ఈ ఏప్రిల్ 28న గ్రాండ్ గా ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989